# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar





ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :106 బుధవారం 04-03-2026 పేజీలు : 12 వెల : 2/-


# పలు జిల్లాల కలెక్టర్ల తీరుపై
# సీఎం రేవంత్ రెడ్డి అసహనం..



**హైదరాబాద్:** రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆషామాషీగా కాలేరని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ ఉద్యోగానికి సార్ధకత ఉంటుందన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల కలెక్టర్లపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు కలెక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండడం లేదన్నారు.రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆషామాషీగా xూూ కాలేరని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ ఉద్యోగానికి సార్ధకత ఉంటుందన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల కలెక్టర్లపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు కలెక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండడం లేదన్నారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారంటూ పలు జిల్లాల పేర్లు ప్రస్తావించి మరీ సీఎం రేవంత్ అసహనం వ్యక్తం చేశారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు.


- కలెక్టర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి
- పని తీరు బాలేకపోతే సస్పెండ్ చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి
- సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు



## ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ

- భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడి గల్ఫ్ దేశాల మీద జరుగుతున్న దాడులపై ప్రధాని ఆందోళన
- చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న విదేశాంగ శాఖ
- ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ- ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ - ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్టు..



**నార్సింగిలోని ఒక వెంచర్ వద్ద ఆందోళన చేపట్టిన కవిత**


**హైడ్రా వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని హెచ్చరిక**

**కవితతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్టు చేశారు. నార్సింగిలోని ఒక వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ఆందోళన చేపట్టారు. హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అంటూ

మిగతా 2లో

## తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం..
## రికార్డుస్థాయిలో విద్యుత్ వినియోగం



2లో

- 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు విద్యుత్ శాఖ వెల్లడి
- భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించిన భట్టివిక్రమార్క



## ఇరాన్ సంక్షోభం... భారత్ వద్ద ఉన్న చమురు నిల్వలు ఎంత?

ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమ ఆసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో, భారతదేశ ఇంధన భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ ఆందోళనలకు చెక్ పెడుతూ భారత ప్రభుత్వ వర్గాలు కీలక విషయాలను వెల్లడించాయి. ముడిచమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ నిల్వల విషయంలో భారత్ ప్రస్తుతం అత్యంత సురక్షితమైన, సౌకర్యవంతమైన స్థితిలో ఉందని స్పష్టం చేశాయి.ప్రస్తుతం దేశంలో సుమారు 25 రోజులకు సరిపడా ముడిచమురు మరియు పెట్రోలియం

మిగతా 2లో




## ముగిసిన అరుదైన చంద్రగ్రహణం...

ఆకాశంలో ఓ అద్భుత ఖగోళ దృశ్యం కనువిందు చేసింది. ఈ ఏడాది తొలి సంపూర్ణ చంద్రగ్రహణం ప్రపంచవ్యాప్తంగా వీక్షకులను అలరించింది. భూమి నీడ చంద్రుడిపై పడటంతో, జాబిల్లి పూర్తి ఎర్ర రంగులోకి మారి 'బ్లడ్ మూన్' (రక్త చంద్రుడు)గా దర్శనమిచ్చింది. భారత్‌లోనూ ఈ చంద్రగ్రహణం పలు ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించింది.భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:20 గంటల తర్వాత గ్రహణం ప్రారంభమైనప్పటికీ, ఆ సమయంలో చంద్రుడు దిగంతానికి దిగువన ఉండటంతో మన దేశంలో కనిపించలేదు. సాయంత్రం 6:26 గంటలకు చంద్రోదయం

మిగతా 2లో

## జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



## ఇరాన్‌పై అమెరికా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'... ఫ్యాక్ట్ షీట్ విడుదల





## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది... ఇప్పటికే చాలా ఆలస్యమైందని చెప్పాను: ట్రంప్

దేశ నాయకత్వం కూడా తుడిచిపెట్టుకుపోయిందన్న అమెరికా అధ్యక్షుడు యుద్ధం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తాజాగా తమతో చర్చలు జరిపేందుకు సిద్ధమైందని, కానీ అందుకు సమయం మించిపోయిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయంపై స్పందించారు. "ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ (వాయు రక్షణ వ్యవస్థ), ఎయిర్

మిగతా 2లో

# పలు జిల్లాల కలెక్టర్ల తీరుపై సీఎం రేవంత్ రెడ్డీ అసహనం..

రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆషామాషీగా ఖూలా కాలేరని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ ఉద్యోగానికి సార్ధకత ఉంటుందన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల కలెక్టర్లపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు కలెక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండడం లేదన్నారు.రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆషామాషీగా ఖూలా కాలేరని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ ఉద్యోగానికి సార్ధకత ఉంటుందన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల కలెక్టర్లపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు కలెక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండడం లేదన్నారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారంటూ పలు జిల్లాల పేర్లు ప్రస్తావించి మరీ సీఎం రేవంత్ అసహనం వ్యక్తం చేశారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు.ప్రభుత్వానికి కళ్లు, చెవులు అధికారులేనని, కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తేనే కలెక్టర్లుగా కొనసాగుతారని పలువురిని సీఎం రేవంత్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్లుగా క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే ఎప్పటికీ మీకు ప్రజల సమస్యలు అర్థం కావన్నారు. కనీసం నెలకు 10 రోజులైనా క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలవారీగా సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు,లబ్ధిదారుల వివరాలను గ్రామసభల్లో చదివి వినిపించాలని కోరారు.ఐదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టబోతోంది తెలంగాణ ప్రభుత్వం. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. మార్చి నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక పేరుతో కార్యక్రమాలు ఉంటాయి. ఏప్రిల్ 2న గ్రామ సభలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయి. మే 2న నియోజకవర్గ స్థాయిలో.. మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయి. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.శాఖల వారీగా 10 థీమ్‌లతో 99 రోజుల పాటు కార్యక్రమాలు ఉండబోతున్నాయి. పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ ఉ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత ఉ డ్రగ్స్‌కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత ఉ క్రీడలు, మహిళలు, పర్యావరణం, అనే పది థీమ్‌లతో కార్యక్రమాలు చేపట్టబోతోంది రేవంత్ సర్కార్. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ కూడా రూపొందిస్తోంది ప్రభుత్వం.ప్రతి పథకానికి ఫేషియల్ రికగ్నిషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. రవాణా శాఖ డేటా ఆన్ లైన్ పూర్తి చేయడంతో పాటు డ్రైవర్లకు కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించాలన్నారు. రోడ్ల గుంతలపై వాట్సాప్ నంబర్ ద్వారా సమాచారం సేకరణ, ఓఆర్ఆర్ వెంట చెత్త డంపింగ్‌పై కఠిన చర్యలు, మధ్యాహ్న భోజన బిల్లులు సమయానికి చెల్లింపు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, స్టూడెంట్ హాస్టళ్ల నమోదు తప్పనిసరి, పాఠశాలల్లో డ్రగ్స్‌పై కఠిన నిఘా, ప్రతి కార్పొరేట్ పాఠశాలలో సైకాలజిస్ట్ నియామకం వంటి కార్యక్రమాలపై మరింత ఫోకస్ పెట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు.గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తృత కార్యక్రమాలు చేపట్టాలంటూ సీఎం ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటం, సంక్షేమ పథకాల లబ్ధిని గ్రామ సభల్లో ప్రజలకు వివరించడం, విద్యా వ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రభుత్వ ఆసుపత్రులకు మెడికల్ కాలేజీలను అనుసంధానం చేసి మెరుగైన వైద్యసేవలు అందించడం వంటి కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టాలన్నారు.ఇక, భూసార పరీక్షలు పూర్తి చేసి రైతులకు సమాచారం అందించడమే కాకుండా.. యూరియా యాప్‌లో మార్పులు చేయాలన్నారు. వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పంటల వైవిధ్యంపై జిల్లాల వారీగా నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగంపైనా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించాలని, ఐదు దశల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శాఖలవారీగా 10 వివిధ థీమ్‌లతో 99 రోజుల కార్యక్రమం నిర్వహించనున్నారు. సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు.

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికకు నోడల్‌శాఖగా ప్రణాళికశాఖ వ్యవహరించనున్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయి, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 2న నియోజకవర్గస్థాయి, మే 22న జిల్లాస్థాయి కార్యక్రమాలు, ఈ నెల 6న ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. 99 రోజుల్లో శాఖలవారీగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పించనున్నారు.

సస్పెండ్ చేస్తాం : కలెక్టర్లు నెలకు కనీసం 10 రోజులైనా క్షేత్రస్థాయిలో పర్యటించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయాలని, కలెక్టర్లు వారానికి ఒకసారి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయాలని అన్నారు. పాఠశాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల విషయంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, మిల్లర్ల దగ్గర నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కలెక్టర్లు కఠినంగా వ్యవహరించాలని, ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్ పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. పని తీరు బాలేకపోతే కలెక్టర్, ఎస్పీని అక్కడికక్కడే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జూన్‌లో కలెక్టర్ల పని తీరుపై మరోసారి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# ఇరాన్ సంక్షోభం... భారత్ వద్ద ఉన్న చమురు నిల్వలు ఎంత?

ఉత్పత్తుల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో దేశంలోని రిజర్వ్ ట్యాంకుల్లో ఉన్న నిల్వలతో పాటు, ప్రస్తుతం సముద్ర మార్గంలో భారత నౌకాశ్రయాలకు వస్తున్న ఇంధన నౌకల్లోని సరుకు కూడా కలిపి లెక్కించినట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా భారత్ తన ఇంధన అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇందులో సుమారు 50 శాతం చమురు పశ్చిమ ఆసియా దేశాల నుంచే వస్తుంది. ఇరాన్ యుద్ధం కారణంగా ఈ ప్రాంతంలోని కీలకమైన 'హార్ముజ్ జలసంధి' గుండా జరిగే రవాణాకు ఆటంకం ఏర్పడింది.

అయితే, గత కొన్నేళ్లుగా భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ తన చమురు దిగుమతులను వైవిధ్యభరితం చేసింది. కేవలం గల్ఫ్ దేశాలపైనే ఆధారపడకుండా ఆఫ్రికా, రష్యా మరియు అమెరికా దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది. దీనివల్ల హార్ముజ్ జలసంధిలో అవాంతరాలు ఏర్పడినా, భారత్‌కు వచ్చే సరఫరాలో పెద్దగా కోత పడలేదని ఓ సీనియర్ అధికారి వివరించారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వ రంగ సంస్థల వద్ద రాబోయే కొన్ని వారాలకు సరిపడా స్టాక్ ఉందని, వివిధ మార్గాల ద్వారా సరఫరా కొనసాగుతోందని తెలిపారు.మరోవైపు, దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, బఫర్ స్టాక్‌ను మరింత పెంచేందుకు చమురు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోలియం ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయవద్దని సూచించింది.

వ్యూహాత్మక నిల్వలు – సామర్థ్యం:

అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి భారత్ వ్యూహాత్మక చమురు నిల్వలను ఏర్పాటు చేసుకుంది.

పాదూరులో 2.25 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం,

విశాఖపట్నంలో 1.33 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం,

మంగళూరులో 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన స్టోరేజ్ సౌకర్యాలు ఉన్నాయి.

అదనంగా, ఒడిశాలోని చండిఖోల్ తీర ప్రాంతంలో మరో భారీ నిల్వ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు.

అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు లేదా సరఫరా నిలిచిపోయినప్పుడు ఈ నిల్వలను వినియోగించుకోవడం ద్వారా దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవచ్చు.

ధరల ప్రభావం:

సరఫరా పరంగా భారత్ సురక్షితంగా ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సంక్షోభం తర్వాత బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటింది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల. చమురు ధరల పెరుగుదల వల్ల భారత్ దిగుమతి బిల్లు తడిసి మోపెడవడమే కాకుండా, దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక వృద్ధిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. గణాంకాల ప్రకారం, 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ చమురు దిగుమతుల కోసం ఏకంగా 137 బిలియన్ డాలర్లు వెచ్చించింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి వరకు 206.3 మిలియన్ టన్నుల ముడిచమురు దిగుమతికి 100.4 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ఇరాన్‌పై అమెరికా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'... ఫ్యాక్ట్ షీట్

ఇరాన్‌పై అమెరికా భారీ సైనిక చర్యకు దిగింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భాగంగా తొలి 72 గంటల్లోనే 1,700కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు ప్రకటించింది. బాంబర్లు, ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలతో ఇరాన్‌లోని కీలక ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ యుద్ధంలో అమెరికాదే గెలుపని, ఉగ్రవాద ఇరాన్ పాలన ఓడిపోతుందని వైట్‌హౌస్ ధీమా వ్యక్తం చేసింది. ఈ మేరకు పెంటగాన్ ఒక ఫ్యాక్ట్ షీట్‌లో వెల్లడించిందిపెంటగాన్ విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ ప్రకారం, ఫిబ్రవరి 28న తెల్లవారుజామున 1:15 గంటలకు 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైంది. అమెరికా అధ్యక్షుడి ఆదేశాల మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఈ దాడులను ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను ధ్వంసం చేయడం, వారి నౌకాదళాన్ని నిర్వీర్యం చేయడం, ఉగ్రవాద అనుబంధ సంస్థలను నిలువరించడం, ఇరాన్ అణ్వాయుధాన్ని పొందకుండా చూడటం వంటి నాలుగు లక్ష్యాలను వైట్‌హౌస్ నిర్దేశించింది. ఇరాన్ తన మొబైల్ లాంచర్లతో విచక్షణారహితంగా క్షిపణులను ప్రయోగిస్తోందని, ఆ ముప్పులను ఎలాంటి సంకోచం లేకుండా తొలగిస్తున్నామని సెంట్‌కామ్ స్పష్టం చేసింది.ఈ ఆపరేషన్ కోసం అమెరికా భారీస్థాయిలో సైనిక సంపత్తిని మోహరించింది.

బీ-1, బీ-2, బీ-52 బాంబర్లు, ఎఫ్-15, ఎఫ్-16, ఎఫ్-18, ఎఫ్-22, ఎఫ్-35 ఫైటర్ జెట్లతో పాటు ఏ-10 అటాక్ జెట్లను రంగంలోకి దించింది. వీటితో పాటు పేట్రియాట్, థాడ్ వంటి క్షిపణి నిరోధక వ్యవస్థలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఎం-142 హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్, అణుశక్తితో నడిచే విమాన వాహక నౌకలు, గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్లను కూడా ఉపయోగిస్తున్నట్లు పెంటగాన్ తెలిపింది. ఈ దాడుల్లో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, ఐఆర్‌జీసీ జాయింట్ హెడ్‌క్వార్టర్స్, బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ కేంద్రాలు, ఇరాన్ నౌకాదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాములు, సైనిక కమ్యూనికేషన్ వ్యవస్థలు వంటి కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ సైనిక చర్య కొనసాగుతుండగానే, అమెరికాలోని సొంత పార్టీ డెమొక్రాటిక్ సభ్యుల నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఆపరేషన్‌పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతూ మార్చి 2న కొందరు చట్టసభ సభ్యులు జాతీయ భద్రతా అధికారులకు లేఖ రాశారు. ఈ ఘర్షణలో ఇప్పటికే కొందరు అమెరికన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ లక్ష్యాలు, చట్టపరమైన ప్రాతిపదిక, వ్యూహంపై కాంగ్రెస్‌కు, అమెరికా ప్రజలకు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.1979 నుంచి అమెరికా, ఇరాన్ మధ్య శత్రుత్వం కొనసాగుతోంది. ఇరాన్ అణు కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణి అభివృద్ధి, ప్రాంతీయ సాయుధ గ్రూపులకు మద్దతు వంటి అంశాలపై ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఈ దాడుల ప్రభావం పడితే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు, మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఇరాన్ అధ్యక్ష భవనంపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్

**టెహ్రాన్‌లోని అధ్యక్ష భవనం, సెక్యూరిటీ కౌన్సిల్‌పై ఇజ్రాయెల్ దాడులు**

**100 యుద్ధ విమానాలతో 250కి పైగా బాంబులు వేసినట్లు ఐడీఎఫ్ వెల్లడి**

అమెరికా ఎంబసీలపైనా ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ ఇరాన్‌పై దాడులు మరికొంత కాలం కొనసాగుతాయన్న ట్రంప్ టెహ్రాన్‌లోని ఇరాన్ అధ్యక్ష భవనంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. రాజధానిలో అత్యంత పటిష్టమైన భద్రత ఉండే నాయకత్వ సముదాయంపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) విరుచుకుపడ్డాయి. ఈ భారీ వైమానిక దాడుల్లో ఇరాన్ అధ్యక్ష భవనం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనాలను లక్ష్యంగా చేసుకున్నారు. కచ్చితమైన సమాచారంతో సుమారు 100 ఫైటర్ జెట్‌లను ఉపయోగించి 250కి పైగా బాంబులను జారవిడిచినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది.ఇరాన్ రాజకీయ, సైనిక నిర్ణయాలు తీసుకునే కీలక కేంద్రంగా ఈ సముదాయం ఉంది. ఇరాన్ అణు కార్యక్రమాలు, ఇజ్రాయెల్‌పై వ్యూహాలను ఇక్కడే రచిస్తారని, అందుకే ఇరాన్ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులు చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. ఇక్కడి నుంచే ఇరాన్ సైనిక, భద్రతా వ్యవహారాలన్నీ నడుస్తాయని, ఇది ఉగ్రవాద పాలనకు ప్రధాన కార్యాలయంగా మారిందని ఐడీఎఫ్ పేర్కొంది.ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ప్రారంభించిన ఈ దాడుల్లో ఇప్పటికే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు ముమ్మరం చేసింది. తాజాగా సౌదీ అరేబియా, కువైట్‌లోని అమెరికా ఎంబసీలపై ఇరాన్ డ్రోన్ దాడులు చేయడంతో అక్కడ పాక్షికంగా ఆస్తి నష్టం వాటిల్లింది. అటు ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రం కూడా దెబ్బతిన్నట్లు ఐఏఈఏ నిర్ధారించింది.

మరోవైపు ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌పై దీర్ఘకాలిక ఆపరేషన్‌కు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. దీంతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి.

## ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ

ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో సంభాషించారు. గల్ఫ్‌లో కొనసాగుతున్నసంఘర్షణ, ఈ ప్రాంతాల్లోని భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది.కువైట్ యువరాజు సబా అల్ ఖలీద్ అల్ సబాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై జరుగుతున్న దాడుల మీద ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్‌తోనూ ప్రధాని మోదీ మాట్లాడారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది.చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను నివారించాలని కోరింది. పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.

## తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం.. నేడు రికార్డుస్థాయిలో విద్యుత్ వినియోగం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మంగళవారం అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వేసవి కాలం సమీపించిన నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠస్థాయికి చేరుకుంది.విద్యుత్ అధికారులతో మల్లు భట్టివిక్రమార్క భేటీ అయ్యారు. సమర్థంగా విద్యుత్ పంపిణీ చేస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.కాగా వేసవికాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. దీంతో గృహ, కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుంది. వ్యవసాయ రంగానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగింది. దీనితో రాష్ట్రంలో రోజురోజుకు విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడం కూడా అధిక విద్యుత్ వినియోగానికి మరో కారణంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు కూడా విద్యుత్ వినియోగం అధికమవుతోంది.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్టు..

ఆమె నిలదీశారు. హైడ్రా బుల్డోజర్లను పంపించే వరకు తాము ఆందోళన విరమించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న పోలీసులు కవితను అదుపులోకి తీసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసు వాహనాల్లో ఎక్కిస్తుండగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది.కార్యకర్తలు 'వుయ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. అక్రమ వెంచర్లను కూల్చడానికి హైడ్రా, రంగనాథ్ రావాలని వారు డిమాండ్ చేశారు. కవితతో పాటు పలువురు జాగృతి కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసే సమయంలో కవిత చేతికి స్వల్ప గాయమైంది.

హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. నార్సింగిలో మూసీ నదిని ఆక్రమించి భారీ రియల్ ఎస్టేట్ వెంచర్లు నిర్మిస్తున్నారని, వాటిపై చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానికులతో కలిసి ఆమె ఆందోళన చేపట్టారు. అక్కడి వెంచర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నివాసాలు తొలగిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, పేదల ఇళ్లు కూల్చివేస్తున్న హైడ్రాకు ఈ అక్రమ వెంచర్ కనిపించడం లేదా అని నిలదీశారు. కుత్బుల్లాపూర్, ఖమ్మం వెలుగుమట్ల, మూసీ నది పరిసరాల్లో అన్నీ పేదల ఇళ్లనే కూల్చుతున్నారని ఆరోపించారు. జనం బాటలో భాగంగా అక్రమ ఇళ్ల నిర్మాణాలను హైడ్రా దృష్టికి తీసుకు వెళ్లామని తెలిపారు. పేదల ఇళ్లు కూల్చవద్దని కూడా విజ్ఞప్తి చేశామని అన్నారు.మూసీ నది పక్కన ఉన్న పేదల ఇళ్లను కూల్చిన హైడ్రా అధినేత రంగనాథ్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూసీ నదిలోనే నిర్మిస్తున్న అక్రమ వెంచర్లు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అవసరమైతే రంగనాథ్ బుల్డోజర్ తీసుకువచ్చేవరకు ఇక్కడే నిరసన చేపడతామని హెచ్చరించారు. ఖమ్మం కూడా వెళ్లి పేదల తరపున కొట్లాడుతామని అన్నారు. 20 ఏళ్ల క్రితం కట్టిన మధ్యతరగతి వారు కొనుగోలు చేసిన అపార్టుమెంట్‌ను కూలగొట్టాలని చెబుతున్నారని, కానీ ధనికుల నిర్మాణాలకు మాత్రం అడ్డంకులు లేవని మండిపడ్డారు.ఈ అక్రమ భవనాలకు బీఆర్ఎస్ హయాంలో అనుమతులు ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల పాటు ఈ నిర్మాణాలు నిలిచిపోయాయని అన్నారు. ఆ తర్వాత లంచాలు తీసుకుని నిర్మాణాలకు తిరిగి పర్మిషన్ ఇచ్చారని ఆరోపించారు. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. కచ్చితంగా మూసీని, తెలంగాణ వనరులను పరిరక్షించుకుంటామని కవిత అన్నారు.

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది... ఇప్పటికే చాలా ఆలస్యమైందని చెప్పాను: ట్రంప్

ఫోర్స్ (వాయుసేన), నేవీ (నావికాదళం) తుడిచిపెట్టుకుపోయాయి. ఇరాన్ నాయకత్వాన్ని తుదముట్టించాం. ఇప్పుడు వారు మాతో మాట్లాడాలని కోరుకుంటున్నారు. తాజాగా ఇరాన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నించింది. దానికి నేను 'టూ లేట్' (ఇప్పటికే చాలా ఆలస్యమైంది) అని సమాధానమిచ్చాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వాషింగ్టన్ పోస్ట్‌లో 'ట్రంప్ డాక్ట్రిన్' పేరుతో వచ్చిన ఒక విశ్లేషణాత్మక కథనానికి స్పందనగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకోగా, అమెరికా సైనిక చర్యలు కొనసాగుతున్నాయి. ఇరాన్ సైనిక శక్తి, నాయకత్వం తీవ్రంగా నష్టపోయాయని, యుద్ధం మరికొన్ని వారాల పాటు కొనసాగే అవకాశం ఉందని ట్రంప్ అంచనా వేశారు. అమెరికా సైనిక శక్తి తిరుగులేనిదని ఆయన పునరుద్ఘాటించారు.

## ముగిసిన అరుదైన చంద్రగ్రహణం... తిరిగి తెరుచుకున్న శ్రీవారి ఆలయం

తర్వాతే గ్రహణాన్ని వీక్షించే అవకాశం లభించింది. ముఖ్యంగా సాయంత్రం 6:33 నుంచి 6:40 గంటల మధ్యలో గ్రహణం గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, చంద్రుడు తూర్పు దిక్కున ఎర్రని నారింజ రంగులో అద్భుతంగా కనిపించాడు. రాత్రి 6:47 గంటలకు గ్రహణం పూర్తిగా ముగిసింది.

దేశంలోని మధ్య, పశ్చిమ ప్రాంతాలైన ఇండోర్ వంటి నగరాల్లో చంద్రోదయం సమయంలోనే గ్రహణం గరిష్ఠ దశలో ఉండటంతో, ప్రజలు ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించారు. ఈ ఖగోళ వింతను చూడటానికి ఎలాంటి ప్రత్యేక పరికరాలు అవసరం లేకపోయింది.చంద్రగ్రహణం సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సంప్రదాయాల ప్రకారం 'సూతక్ కాలం' పాటించారు. ఉదయం గ్రహణం ప్రారంభానికి ముందే సూతక్ మొదలై, సాయంత్రం 6:47 గంటలకు గ్రహణం ముగిశాక పూర్తయింది. ఈ సమయంలో చాలామంది శుభకార్యాలకు దూరంగా ఉండి, ఉపవాసాలు పాటించారు. తిరుపతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఆలయాలను మూసివేశారు.సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి వచ్చినప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది. మళ్లీ ఇటువంటి సంపూర్ణ చంద్రగ్రహణం 2028 చివరి వరకు కనిపించదని శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ఈ అరుదైన దృశ్యాన్ని చాలా మంది తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

చంద్రగ్రహణం అనంతరం తెరుచుకున్న తిరుమల.. శ్రీవారి దర్శనాలు పునఃప్రారంభం

చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం మూసివేసిన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయ ద్వారాలు రాత్రి తిరిగి తెరుచుకున్నాయి. గ్రహణం ముగిసిన అనంతరం ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కైంకర్యాలు పూర్తి చేసి రాత్రి 8 గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.మంగళవారం మధ్యాహ్నం 3:26 గంటల నుంచి సాయంత్రం 6:47 గంటల వరకు చంద్రగ్రహణం కొనసాగింది. ఆగమశాస్త్ర నియమాల ప్రకారం, గ్రహణానికి ఆరు గంటల ముందుగానే అంటే ఉదయం 9 గంటలకే ఆలయ తలుపులను మూసివేశారు. గ్రహణం పూర్తయిన తర్వాత రాత్రి 7:30 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి, శుద్ధి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.భక్తుల దర్శనాలతో పాటు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో అన్నప్రసాద వితరణ కూడా తిరిగి ప్రారంభమైంది. రాత్రి 8:30 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అదేవిధంగా, లడ్డూ విక్రయ కౌంటర్లను కూడా తెరిచి భక్తులకు అందుబాటులో ఉంచారు. దీంతో గ్రహణం కారణంగా రోజంతా శ్రీవారి దర్శనానికి దూరమైన భక్తులు రాత్రి నుంచి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 03/** వికారాబాద్ :హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో రంగుల వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. "మంచి చెడుపై గెలుపును సూచించే రంగుల పండుగ అయిన హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగును, ఆనందాన్ని నింపాలి" అని ఆమె అన్నారు. అలాగే, జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబ సభ్యులని, నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి పరస్పర ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఉమెన్ ఇన్స్పెక్టర్,ఇన్స్పెక్టర్ లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ లు, ఆర్ ఎస్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిగేట్ పల్లి 11వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బర్ల గజేందర్ తండ్రి మరణం చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబం ను ఓదార్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





**సమస్త ప్రక్షాళనం మార్చి 03/ వికారాబాద్ జిల్లా.** వికారాబాద్. మున్సిపల్ పరిధిలో లో ని 11 వార్డు గిరిగేట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బర్ల గజేందర్ కుటుంబం ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు వికారాబాద్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గజేందర్ కు ధైర్యం చెప్పారు. మరియు ముత్తెర గళ్ళ గోపాల్ కుటుంబానికి కూడా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్. మాజీ మార్కెట్ చైర్మన్ సామ రాంచంద్రారెడ్డి. 11వార్డు కౌన్సిలర్ బాబు గోరిబాయి. మాజీ సర్పంచ్ కొత్తగాడి నరసింహులు. సామ ప్రభాకర్ రెడ్డి కిండొడి అంజయ్య.దండు బుచ్చయ్య. పిట్టల శేఖర్ బజార్ శ్రీనివాస్ పులుగు పాండు ముదిరాజ్.పుండ రికం కిష్టయ్య. జనార్దన్.తుల్వ చంద్రయ్య. ప్రేమ్ కుమార్ నర్సింలు భూపతి రెడ్డి సి పి రాములు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి 100% ఫలితాల భావం ఏమిటి?

### 10 వ తరగతి 100% ఫలితాల భావం ఏమిటి?

### పరీక్షలువిద్యార్థులకా ఉపాధ్యాయులకా?

**సమస్త ప్రక్షాళనంబినారాయణఖేడ్**ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి పరీక్షలు వచ్చేసాయి మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు 100% ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నారు. దీనిని కింది స్థాయిలో ఎలా అర్థం చేసుకుంటున్నారు? 100% ఉత్తీర్ణత అంటే విద్యార్థులు బాగా చదువుకొని పాస్ అవ్వాలనా లేక ఎటువంటి దారి ఎంచుకొని అయినా 100% ఉత్తీర్ణత పొందడమా? 100% ఉత్తీర్ణత పొందడానికి కోసం ఉన్నత విద్య శాఖ 52 రోజుల ప్రణాళిక, అలాగే మూడు ప్రాక్టీస్ టెస్టులను నిర్వహిస్తుంది. ఇదంతా సరే ఇన్ని విషయాలను చేసిన తర్వాత ఇంకా ఎందుకు పరీక్షా విధానం మారడం లేదు? ఇంకా ఎన్ని రోజులు ఈ చూచిరాతల పరీక్షలు అసలు పరీక్షలు విద్యార్థులకా? లేక ఉపాధ్యాయులకా? అంటే ఉపాధ్యాయులకే అనిపిస్తుంది. గత మూడు సంవత్సరాలుగా 10వ తరగతి ఫలితాలను చూసుకుంటే 2025 -92.78%, 2024 - 91.31. 2023-86.60 గా ఉన్నాయి, కానీ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలను చూసుకుంటే ఉత్తీర్ణత శాతం 67%-69% గా ఉంది. ఇంత తేడా ఎందుకు వస్తుందో స్పష్టంగా తెలుస్తుంది . ఈ విషయంపై సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా ఓ సందర్భంలో మాట్లాడడం జరిగింది. చూచిరాతల విద్యల వల్ల బాగా సన్నద్ధమైన విద్యార్థులకు నిరాశే మిగులుతుంది. సంవత్సరం పాటు గంటల తరబడి చేసిన సాధన చూచిరాతల పరీక్షల ముందు ఓడిపోతుంది. తప్పులను ఆపాల్సిన అధికారులే దగ్గరుండి చూచి రాతలను ప్రోత్సహిస్తున్నారు ఎందుకంటే 100% ఉత్తీర్ణత రాకుంటే తను సంజాయిషీ ఇవ్వాల్సి వస్తుంది అని, తనకెందుకు ఈ అనవసరమైన తలనొప్పి అని. అందుకే విద్యార్థులు వాళ్ళ ఇష్టారీతిన పరీక్షలు రాసుకున్నా అడగడం లేదు ఎవరైనా నిబద్ధత కలిగిన అధికారి ఈ విషయంపై కఠినంగా ఉంటే మరుసటి రోజే అధికారిని మార్చి వేస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఎస్ జి టి ఉపాధ్యాయులు మాత్రమే 10వ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ గా ఉండేవారు ఒకవేళ అవసరం ఉంటే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్ గా పంపేవారు కానీ తను బోధించే సబ్జెక్ట్ టీచర్ ని ఇన్విజిలేటర్ గా పంపకుండా చూసుకునేవారు. కానీ ఇప్పుడు ప్రత్యేకంగా సబ్జెక్టులో మంచి పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులను ఇన్వెజిరేటర్ గా నియమించడం జరుగుతుంది. ఇలాంటి చూచి రాతల పరీక్షలు ఎవరిని ఉద్ధరించడానికి? ఇలాంటి ప్రక్రియ ద్వారా మనం విద్యార్థులకు మేలు చేస్తున్నామా లేక కీడు చేస్తున్నామా? ఒకసారి ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానం లో ఉండడానికి జిల్లా స్థాయి అధికారులు ప్రయత్నిస్తున్నారు కానీ ఆ ఫలితాలను ఏ విధంగా ఏ విధంగా సాధిస్తున్నారు అనేది గమనించాల్సిన విషయం.

ఇలాంటి చూచి రాతల పరీక్షల వలన విద్యార్థులు ఉపాధ్యాయుల అవసరంలేదనే నిర్ణయానికి వస్తున్నారు ఎలాగైనా చూసి పరీక్షలు రాసుకోవచ్చు ఎందుకు మనం ఇంకా స్కూల్ కి వెళ్లడం? ఎందుకు కష్టపడడం? ఎందుకు ఉపాధ్యాయుడిని కలవడం అనే భావన విద్యార్థులలో వస్తుంది. ఉపాధ్యాయులు కూడా నిస్సహాయులుగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది.

కొంతమంది విద్యార్థులు సంవత్సరం మొత్తం కష్టపడి పరీక్షలకు సన్నద్ధమే వస్తున్నారు. కానీ మొదటి పరీక్ష రాస్తున్నప్పుడు, పక్కన చూచిరాతల పరీక్షలను చూసి ఆ విద్యార్థులు మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. సంవత్సరం పాటు కష్టపడి చదివాను, తన కష్టం ఫలితం ఇంతేనా అని నిస్పృహకు గురవుతున్నారు.

ఎటువంటి తప్పులు నైనా చేసి 100% ఫలితాలను సాధించాలని అనుకున్నాక ఇంకా ఈ 52 రోజుల ప్రణాళిక ఎందుకు? స్పెషల్ క్లాస్ లు ఎందుకు స్క్వాడ్స్ ఎందుకు?

ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి చూచిరాతల పరీక్షలకు స్వస్తి చెప్పాలి. ఉత్తీర్ణత శాతం కన్నా నాణ్యమైన విద్యా ఫలితాలను సాధించడానికి ప్రయత్నించాలి.

## అంబరాణి అంటిన హోలీ సంబరాలు



**సమస్త ప్రక్షాళనం/హత్నూర:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్,కాసాల, హత్నూర, రెడ్డి ఖానాపూర్,మండల వ్యాప్తంగా అంబారానంటిన హోలీ సంబరాలు కుల మతాలకు అతీతంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా ఉత్సాహంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. హత్నూర మండలం కాసాల 12వ వార్డులో కాలనీవాసులు ప్రధాన వీధుల గుండా తిరుగుతూ రంగుల హోలీ మహా సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 3.**వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి హోలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హోలీ పండుగ ను సంతోషం తో జరుపుకోవాలని ఆయన అన్నారు.సుధాకర్ రెడ్డి అభిమానులు ఆయన ఇంటి వద్ద పెద్ద ఎత్తున హోలీ సంబరాలు చేసుకున్నారు హోలీ కార్యక్రమం లో వినోద్ మిర్యానం సురేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సీటు కేటాయించాలి


### ఎమ్మార్పియస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ




సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్,మార్చి 03 :తెలంగాణలో గతంలో జరిగిన 17 లోక్ సభ స్థానాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా అన్యాయం చేసిందని, కనీసం ఏప్రిల్ నెలలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లోనైనా ఒక్క సీటును ఖచ్చితంగా మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పియస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం జనాభా కలిగిన మాదిగల అస్తిత్వాన్ని చాటుకోవడానికి, వారి గొంతును దేశ రాజధానిలో వినిపించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మాదిగలను ఎలా మోసం చేశారో, కాంగ్రెస్ పార్టీ కూడా అదే బాటలో పయనించవద్దని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి గారు తాను మందకృష్ణ మాదిగ దగ్గర శిష్యరికం చేశానని, మాదిగ బిడ్డల కష్టం వల్లే జెడ్పిటిసి నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగానని పలుమార్లు చెప్పారని గుర్తు చేస్తూ, ఇప్పుడు మాదిగలకు రాజ్యసభ సీటు ఇచ్చి తన కృతజ్ఞతను చాటుకోవాలని సుధాకర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఒకవేళ రాజ్యసభ సీటు కేటాయించకపోతే రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీయే బాధ్యత వహించాల్సి ఉంటుందని, మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

## పుల్ మామిడి గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు

### పాల్గొన్న మాజీ సర్పంచ్ వెంకటయ్య మరియు గ్రామ ప్రముఖులు



**సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, మార్చి 03 :** నవాబుపేట్ మండల పరిధిలోని పుల్ మామిడి గ్రామంలో మంగళవారం హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రంగుల పండుగను పురస్కరించుకుని గ్రామస్తులందరూ ఒక్కచోట చేరి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ సంబరాల్లో మాజీ సర్పంచ్ వెంకటయ్య, ప్రస్తుత గ్రామ సర్పంచ్ దాన నర్సింలు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి హోలీ ఆడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హోలీ పండుగ గ్రామంలోని సోదరభావాన్ని, ఐక్యతను చాటుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి. నాగిరెడ్డి, ప్రముఖ నాయకులు జి. పాండురంగారెడ్డి, పి. రాజు, టి. శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితం చేశారు. గ్రామంలోని యువత, మహిళలు మరియు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని హోలీ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.



(సత్యమేవ జయతే ) రాయికోడ్ మండలంలోని శంషోద్దీన్ పూర్ గ్రామంలో కామ దహనం చేశారు. కామ దహనం అనేది చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుతారు. హోలీ పండుగకు ఒక రోజు ముందు జరిగే ముఖ్యమైన ఆచారం అని, ఇది మనిషిలోని చెడు గుణాలైన కామం, అహంకారం, అసూయ. క్రోధాన్ని దహించివేసి మనస్సును పవిత్రం చేస్తుందని గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్. ఉప సర్పంచ్ హైబీతి తుకారాం తెలిపారు. గ్రామ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్వరాజు,నగేష్,బ్యాతప్ప,సుభాష్,స్వామి, శివకుమార్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మియాపూర్ మక్తలో విషాదం: ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య

**సమస్త ప్రక్షాళనం : నారాయణ ఖేడ్** మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి, మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, రెడ్డి ఎంక్లవ్ లో పీజీ హాస్టల్ లో ఉంటూ జీవనం కొనసాగుతుంది.ఒక సంవత్సరం నుండి ఫస్ట్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తుంది.సోమవారం సోని పని వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉంది గదిలో తోటి స్నేహితులు ఉద్యగాలకు వెళ్లారు. స్నేహితులు రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ రూమ్ కు వచ్చి చూసేసరికి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి ఉన్నాయి. ఎంత పిలిచినా ఉలుకు పలుకు లేదు స్నేహితులు,హాస్టల్ యాజమాన్యం కిటికీ లోనుండి చూడగా సోని పైకప్పు ఉక్కు కు చున్నీతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది వెంటనే తలపులు బద్దల కొట్టి లోపలికి వెళ్లి కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు .సహచరులు గుర్తించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.గత కొంతకాలంగా తన సొంత గ్రామానికి చెందిన ఓ యూవకుడు ఆమె ప్రేమించుకుంటున్నారు. వారి మధ్య గొడవలతో మనస్తపం చెంది ఉండవచ్చు.కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నాము.

# చంద్రగ్రహణం కారణంగా
# ఆలయద్వారాలు మూసివేత




**చంద్రగ్రహణం కారణంగా ఉదయం గం. 6.00ల నుండి ఆలయద్వారాలు మూసివేత.**

**రాత్రి గం. 7.30లకు ఆలయద్వారాలు తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ, పూజాదికాలు**

రాత్రి గం. 9.00లకు శ్రీస్వామిఅమ్మవార్లకు మహామంగళహారతులు చంద్రగ్రహణం కారణంగా ఉదయం గం. 6.00ల నుండి ఆలయద్వారాలు మూసివేయబడ్డాయి.

తిరిగి రాత్రి గం. 7.30లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ, పూజాదికార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం.9.00లకు శ్రీ స్వామిఅమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడుతాయి. అవకాశం మేరకు మహామంగళహారతుల సమయం నుంచే అనగా రాత్రి గం.9.00ల నుండి రాత్రి గం. 10.00ల వరకు భక్తులకు శ్రీ స్వామివారి అలంకార దర్శనం, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబడుతాయి.

కాగా ఈ రోజు ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలు తెరచి మంగవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజలు, మహామంగళహారతులు జరిపించబడ్డాయి. మహామంగళ హారతులు సమయం నుంచే అనగా గం. 4. 30ల నుంచి గం. 5.30 గంటల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, అమ్మవారి దర్శనం కల్పించబడింది.

గ్రహణం కారణంగా ఆలయప్రాంగణంలోని పరివార ఆలయ ద్వారాలు మరియు సాక్షిగణపతి, హాటకేశ్వరం ఉ ఫాలధార పంచధార మరియు శిఖరేశ్వరం మొదలైన ఉపాలయాల ద్వారాలు కూడా మూసివేయబడ్డాయి. గ్రహణం కారణంగా ఈ రోజు అన్నప్రసాదవితరణ కూడా నిలుపుదల చేయబడింది.

# సామాజిక సేవల్లో దూసుకెళ్తున్న
# జిల్ఫా దేవ్ చారిటబుల్ ట్రస్ట్







సుండిపెంట: చెంచుల జీవన విధానంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో జిల్ఫా దేవ్ చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పీటర్ జడ్డా తెలిపారు. పెద్ద దోర్నాల కేంద్రంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో పడిపోయిన దేవుని సంఘాన్ని పునర్నిర్మించడంతో పాటు, అదే ప్రాంగణంలో దాతల సహకారంతో ఓల్డ్ ఏజ్ కమ్ వీడోస్ కోసం హోమ్ కేర్ సెంటర్ నిర్మించ తలపెట్టినట్టు ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. ఇప్పటికే తమ స్వంత నిధులతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అడపాదడపా పలు చోట్ల ఓల్డ్ ఏజ్ హోమ్‌లలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చెంచు తండాలలో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా రోడ్ సైడ్‌లలో నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి దుప్పట్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకెళ్తున్న జిల్ఫా దేవ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు.

## ఇరాన్ యుద్ధం... ఢిల్లీ-లండన్ డైరెక్ట్ ఫ్లయిట్ కు భగ్గుమంటున్న టికెట్ ధరలు!

పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం అంతర్జాతీయ ప్రయాణికులపై, ముఖ్యంగా భారత్ నుంచి యూరప్ వెళ్లేవారిపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న క్షిపణి, డ్రోన్ దాడుల కారణంగా ఆయా దేశాల గగనతలం ప్రమాదకరంగా మారింది. దీంతో ఢిల్లీ నుంచి లండన్‌కు వెళ్లే నాన్-స్టాప్ (డైరెక్ట్) విమానాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. దీని ప్రభావంతో విమాన టికెట్ ధరలు సామాన్యులే కాదు, సంపన్నులు కూడా భయపడే స్థాయికి, అంటే సుమారు రూ.7 లక్షల వరకు చేరాయి.

ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌పై దాడులు జరపడం, ప్రతిగా ఇరాన్ క్షిపణి దాడులకు దిగడంతో ఈ పరిస్థితి తలెత్తింది. భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మార్చి 9 వరకు తమ ఢిల్లీ-లండన్ సర్వీసులను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత లభించే టికెట్ల ధర రూ.6 లక్షల వరకు



ఉంది. ఇక వర్జిన్ అట్లాంటిక్ విమానాలు మార్చి 10 వరకు అందుబాటులో లేకపోగా, ఆ తర్వాత టికెట్ ధర ఏకంగా రూ.7.59 లక్షల వరకు పలుకుతోంది.సాధారణంగా 9 నుంచి 10 గంటల్లో పూర్తయ్యే ఈ ప్రయాణం, ఇప్పుడు చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడంతో ఒకటి లేదా మూడు స్టాప్‌లతో కలిపి 26 నుంచి 31 గంటల సమయం తీసుకుంటోంది. "లాంగ్ రూట్ల వల్ల ఇంధన ఖర్చులు, సిబ్బంది డ్యూటీ సమయం, నిర్వహణ భారం విపరీతంగా పెరిగాయి.

## వెలుగుమట్ల బాధితుల దయనీయ పరిస్థితి



వాళ్ళ పూరు పేరులో వెలుగుంది. ఆ ఊరి జనల బతుకుల్లో మాత్రం చీకట్లు కమ్ముకున్నాయి. కంచె చేను మేసినట్లు అండగా ఉండాల్సిన పాలకులే విషనాగుల్లా వారి బతుకుల్ని కాటేసారు . వాళ్ళ జీవితాలను కష్టాల చీకట్లికి తోసేశారు. ఇదీ వెలుగుమట్ల బాధితుల దయనీయ పరిస్థితి. వివరాల్లోకి వెళితే ... ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను రేవంత్ ప్రభుత్వం బుల్డోజర్లతో నేలమట్టం చేసి వారికి నిలువ నీడ లేకుండా చేసింది, కాంగ్రెస్ సర్కార్ కనికరం లేకుండా పేదలను వారి ఇళ్లలో నుంచి బలవంతంగా ఖాళీ చేయించి ఇళ్లను కూల్చేసింది. ప్రభుత్వ చర్యలతో భూదాన్ భూముల్లో ఇండ్లను కోల్పోయిన పేదలు నిర్దాక్షిణ్యంగా రోడ్డున పడ్డారు. కట్టుబట్టలతో ఇండ్లలో నుంచి బయటకు వచ్చి నిరాశ్రయులైన బాధితులు సామాగ్రితో ఓ వైపు చెట్ల కింద తలదాచుకుంటుండగా.. మరోవైపు కొంతమంది ఆటో ట్రాలీలను నివాసాలుగా మార్చుకున్నారు. వెలుగుమట్ల బాధితుల దయనీయ పరిస్థితి ఎలా ఉందో కళ్లకు కట్టినట్టు చూపించే దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి

**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్ట్ సుండి పెంట కాలనీలో శ్రీశైలం మండలం**

**టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన కార్యక్రమం**






పెంట గ్రామంలోని టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన కార్యక్రమం కేకు కట్ చేసి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సిండిపెంట గ్రామాన్ని రోడ్లు విస్తరణ చేసి సి సి రోడ్లు వేయించి తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలం మరియు సుండి పెంట గ్రామాన్ని తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నారు సుండి పెంట ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు

## విజయవాడ-విశాఖ మధ్య బుల్లెట్ రైలు..
## రైల్వే శాఖ కీలక ప్రతిపాదన

**విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్ కారిడార్**

**సర్వే కోసం రైల్వే బోర్డుకు చేరిన ప్రతిపాదనలు**


**రాష్ట్రంలో పలు కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు**

**శ్రీశైలానికి రైలు మార్గం ఏర్పాటుపైనా దృష్టి**



ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రైల్వే శాఖ కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్రంలోని రెండు ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నం మధ్య బుల్లెట్ రైలు నడిపేందుకు హైస్పీడ్ కారిడార్‌ను, మరోవైపు విజయవాడ నుంచి కర్నూలుకు సెమీ హైస్పీడ్ కారిడార్‌ను నిర్మించాలని పరిశీలిస్తోంది. వీటితో పాటు రాష్ట్రంలో మరో ఆరు కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రాజెక్టులన్నింటికీ ఫైనల్ లొకేషన్ సర్వే (ఫ్రీూా) చేసేందుకు అనుమతి కోరుతూ అధికారులు రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. బోర్డు నుంచి ఆమోదం లభిస్తే ఈ పనుల్లో ముందడుగు పడుతుంది.విజయవాడ-విశాఖపట్నం మధ్య దాదాపు 350 కిలోమీటర్ల మేర ఈ హైస్పీడ్ రైల్ కారిడార్‌ను నిర్మించాలని భావిస్తున్నారు. ఇది కార్యరూపం దాల్చితే గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో బుల్లెట్ రైళ్లు పరుగులు పెడతాయి. ఏలూరు, రాజమహేంద్రవరం, కాకినాడ మీదుగా ఈ మార్గాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రం మీదుగా మూడు హైస్పీడ్ కారిడార్లకు ప్రతిపాదనలు ఉండగా, ఇది నాలుగోది కానుంది.ప్రస్తుతం విజయవాడ నుంచి కర్నూలుకు నేరుగా రైలు సౌకర్యం లేదు. ఈ నేపథ్యంలో రెండు నగరాల మధ్య 350 కిలోమీటర్ల మేర సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మించాలని రైల్వేశాఖ ప్రతిపాదించింది. గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల మీదుగా ఈ లైన్‌ను నిర్మించనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే గంటకు 220 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తూ, కేవలం 2 గంటల్లోనే విజయవాడ నుంచి కర్నూలుకు చేరుకునే అవకాశం ఉంటుంది.వీటితో పాటు పల్నాడు జిల్లా మాచర్ల నుంచి తెలంగాణలోని గద్వాల్ వరకు (184 కి.మీ.), నెల్లూరు నుంచి రాజంపేటకు (120 కి.మీ.) నేరుగా కొత్త లైన్లు వేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి రైలు సౌకర్యం కల్పించేందుకు హైదరాబాద్ నుంచి శ్రీశైలం మీదుగా మార్కాపురం వరకు కొత్త రైలు మార్గాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

# ఖమేనీ ఎక్కడున్నారనే సమాచారం అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా తెలిసింది? ఆ దాడులను ఇరాన్ ఎందుకు అడ్డుకోలేకపోయింది?





ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతికి కారణమైన దాడి, అందరూ ఊహించినట్లుగా అర్ధరాత్రి కాకుండా ఉదయం వేళలో జరిగింది. కొన్నిగంటల ముందే అందిన అత్యంత కీలకమైన నిఘా సమాచారాన్ని ఉపయోగించుకోవాలని అమెరికా, ఇజ్రాయెల్ నిర్ణయించుకోవడమే దీనికి కారణం.
ఇరాన్ సీనియర్ నాయకులందరూ ఒకేచోట సమావేశమయ్యే అవకాశం కోసం వారు నెలల తరబడి వేచి చూశారు.
శనివారం ఉదయం సెంట్రల్ తెహ్రాన్‌లోని ఒక కాంపౌండ్‌లోకి ఖమేనీ చేరుకోనున్నారని వారికి సమాచారం అందింది.
అదే సమయంలో సమావేశమవుతున్న ఇతర సీనియర్ సైనిక, నిఘా విభాగాల అధికారుల ఆచూకీని కూడా వారు గుర్తించారు.
సుప్రీం లీడర్ కదలికలను అమెరికా, ఇజ్రాయెల్ నెలల తరబడి ట్రాక్ చేశాయి. వారు ఉపయోగించిన కచ్చితమైన పద్ధతులు రహస్యంగా ఉన్నప్పటికీ, అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో వాటి గురించి ప్రస్తావించారు.
"ఆయన మా ఇంటెలిజెన్స్, అత్యంత అధునాతన ట్రాకింగ్ వ్యవస్థల నుంచి తప్పించుకోలేకపోయారు" అని తెలిపారు.
ఇది మానవ వనరుల ద్వారా సాధ్యమై ఉండవచ్చు, లేదా ఆయా వ్యక్తులపై సాంకేతిక నిఘా ద్వారా సాధ్యమయ్యే అవకాశం ఉంది. గత జూన్‌లో జరిగిన 12 రోజుల యుద్ధంలో, ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌తో సంబంధం ఉన్న శాస్త్రవేత్తలు, అధికారులను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. వ్యక్తుల కదలికలను అర్థం చేసుకోవడానికి టెలికాం, మొబైల్ ఫోన్ వ్యవస్థలను ఛేదించి నిఘా పెట్టినట్లు రిపోర్టులు పేర్కొన్నాయి.
అమెరికా ఎం ఇరాన్: ప్రపంచ దేశాలలో ఎవరు ఎవరివైపు?
అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్, ఖమేనీ, క్షిపణి దాడులు
ఇరాన్‌కు నాయకత్వం లేకుండా చేయడం వెనక అమెరికా, ఇజ్రాయెల్ వ్యూహం ఏంటి?
సేవ్ పునర్విక, సోషల్ మీడియా, ఆంధ్రప్రదేశ్
పునర్విక: చిన్నారి ప్రాణం కోసం రూ.10 కోట్లు సేకరించిన సోషల్ మీడియా క్యాంపెయిన్
జుఅస శీట ఎక్కువమంది చదివినవి
ఇందులో భాగంగా కొన్నిసార్లు కీలక అధికారులతో సంబంధం ఉన్న బాడీగార్డుల కదలికలను కూడా ట్రాక్ చేశారు. సుదీర్ఘ కాలం పాటు ఇలా చేయడం ద్వారా, ఒక వ్యక్తి దైనందిన జీవన సరళిని అర్థం చేసుకోవచ్చు. ఇది వారి కార్యకలాపాలను అంచనా వేయడానికి, అర్థం చేసుకోవడానికి, వారు ఎప్పుడు దెబ్బతినే స్థితిలో లేదా శత్రువుకు చిక్కే స్థితిలో ఉన్నారో గుర్తించడానికి సహాయపడుతుంది.
శత్రువులకు సుప్రీం లీడర్ లక్ష్యంగా ఉన్నారని ఇరాన్‌కు తెలుసు. నెలలుగా జరుగుతున్నా, ఇటువంటి భద్రతా లోపాలను సరిదిద్దడంలో విఫలం కావడం అనేది ఇరాన్ భద్రతా, కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాల భారీ వైఫల్యాన్ని సూచిస్తోంది. లేదా ఇజ్రాయెల్, అమెరికాలు నిరంతరం తమ పద్ధతులను మార్చుకుంటూ, ట్రాక్ చేయడానికి కొత్త మార్గాలను కనుగొనగలిగే సామర్థ్యాన్ని ఇది చాటుతోంది. పగటిపూట దాడి జరిగే అవకాశం తక్కువని ఇరాన్ అంచనా వేసి కూడా ఉండవచ్చు. ఇరాన్ సుప్రీం లీడర్ సహా, పలువురు సీనియర్ నాయకుల సమావేశం గురించి అమెరికాకు సీఐఏ నుంచి నిఘా సమాచారం వచ్చిందని, అయితే ప్రత్యక్ష దాడిని నిర్వహించడానికి దానిని ఇజ్రాయెల్‌కు బదిలీ చేసినట్లు 'న్యూయార్క్ టైమ్స్' రిపోర్టు చేసింది. ఇక్కడ అమెరికా, ఇజ్రాయెల్‌ల మధ్య స్పష్టమైన పని విభజన ఉన్నట్లు కనిపిస్తోంది. ఇజ్రాయెల్ ప్రధానంగా దేశ నాయకత్వ లక్ష్యాలపై దాడులకు దృష్టి పెడితే, అమెరికా సైనిక లక్ష్యాలపై దాడికి దిగింది.
సుప్రీం లీడర్, ఇతర అధికారుల కదలికలకు సంబంధించిన సమాచారం తగినంత ముందుగానే లభించింది. దీనివల్ల సుదూర లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను ప్రయోగించే యుద్ధ విమానాలతో దాడిని ప్లాన్ చేయడానికి వీలైంది. ఈ దాడిని ఒకే లక్ష్యం కంటే ఒక విస్తృత పోరాటానికి నాందిగా భావించాలని ప్రణాళిక రచించారు. లభించిన అవకాశాన్ని చేజార్చుకోకూడదనే ఉద్దేశంతో ముందుగానే ఈ దాడి చేశారు. ఇజ్రాయెల్ యుద్ధ




విమానాలు తెహ్రాన్ చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది, అయితే అవి ఎంత దూరం నుంచి క్షిపణులను ప్రయోగించాయనేది స్పష్టంగా తెలియదు. నిర్ణయం తీసుకున్న తర్వాత, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9:40 గంటలకు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు సుమారు 30 బాంబులతో ఆ కాంపౌండ్‌పై దాడి చేసినట్లు రిపోర్టులున్నాయి. ాంపౌండ్ కింద ఉన్న భూగర్భ బంకర్‌ను సుప్రీం లీడర్ తన రక్షణ కోసం ఉపయోగిస్తుండటమే దీనికి కారణం కావచ్చు (కానీ, ఇది ఇరాన్ పాలకవర్గానికి ఉన్న అత్యంత లోతైన బంకర్లలో ఒకటి కాదని సమాచారం). ఈ లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించడానికి, భూమిలోకి లోతుగా చొచ్చుకుపోయేలా అనేక క్షిపణులను ప్రయోగించాల్సి రావొచ్చు.
వారసులను ముందే ఎంచుకున్నారా?
ఇరాన్ రాజధానిలోని ఇతర ప్రాంతాలపై కూడా దాడులు జరిగాయి. అందులో అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కార్యాలయం కూడా ఉంది. అయితే తాను సురక్షితంగా ఉన్నానని ఆయన తర్వాత ఒక ప్రకటన విడుదల చేశారు.
ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ సెక్రటరీ అలీ షంఖానీ, రక్షణ మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నాసిర్జాదే, ఐఆర్‌జీసీ కమాండర్ జనరల్ మహమ్మద్ పాక్పూర్ అనే ముగ్గురు అగ్రశ్రేణి ఇరాన్ రక్షణ అధికారులు మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది.
యుద్ధ విమానాలు దాడులు జరిపిన సమయంలో, ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగోలో అర్ధరాత్రి అయ్యింది. అక్కడ అధ్యక్షుడు ట్రంప్ తన ఉన్నతాధికారులతో కలిసి పరిణామాలను పర్యవేక్షించారు.
సుప్రీం లీడర్ మరణించారనే ధృవీకరణ రావడానికి కొన్ని గంటల సమయం పట్టింది. అయినప్పటికీ, ఇరాన్ ఇటువంటి పరిస్థితి కోసం ముందే సిద్ధమైంది. కేవలం ఖమేనీ కోసమే కాకుండా, ఇతర ఉన్నతాధికారుల వారసత్వ ప్రణాళికలను కూడా ఇప్పటికే సిద్ధం చేసినట్లు రిపోర్టులు ఉన్నాయి. అందుకే, ఈ మరణాలు యుద్ధ గమనాన్ని ఎలా మారుస్తాయనేది స్పష్టంగా తెలియడం లేదు.

# భారత్‌లో అరుదైన ఖనిజాలు..!
# తవ్వకాలు జరిపేందుకు జపాన్‌తో ఒప్పందం?


రాజస్థాన్‌లో అరుదైన మట్టి నిక్షేపాలను అన్వేషించడానికి భారత్ జపాన్‌తో చర్చలు జరుపుతోంది. అయస్కాంతాలను తయారు చేయడానికి అవసరమైన ఈ ఖనిజాల సరఫరా కోసం జపాన్ చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని కోరుకుంటున్నట్లు సమాచారం. గత సంవత్సరం భారత్, జపాన్ కీలకమైన ఖనిజాలపై ప్రాథమిక ఒప్పందంపై సంతకం చేశాయి. రాజస్థాన్‌లో అరుదైన మట్టి నిక్షేపాలను అన్వేషించడానికి భారత్ జపాన్‌తో చర్చలు జరుపుతోంది. అయస్కాంతాలను తయారు చేయడానికి అవసరమైన ఈ ఖనిజాల సరఫరా కోసం జపాన్ చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని కోరుకుంటున్నట్లు సమాచారం. గత నెలలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి రాజస్థాన్, గుజరాత్‌లలో మూడు హార్డ్-రాక్ అరుదైన మట్టి నిక్షేపాలను కనుగొన్నట్లు ప్రకటించారు. వీటిలో మొత్తం 1.29 మిలియన్ మెట్రిక్ టన్నుల అరుదైన మట్టి ఆక్సైడ్ ఉంది. గత సంవత్సరం భారత్, జపాన్ కీలకమైన ఖనిజాలపై ప్రాథమిక ఒప్పందంపై సంతకం చేశాయి. దీని తరువాత జపాన్ రాజస్థాన్‌లోని ఈ నిక్షేపాలపై ఆసక్తిని వ్యక్తం చేసింది. అక్కడికి నిపుణుల బృందాన్ని పంపాలని యోచిస్తోంది. ఈ నిర్ణయం గురించి తెలిసిన వ్యక్తులు పేరు తెలియని పరిస్థితిపై మాట్లాడారు. అయితే నిపుణులు ఎప్పుడు వస్తారో వెంటనే స్పష్టంగా తెలియలేదు.రాజస్థాన్‌లో మైనింగ్ కోసం జపాన్ ప్రభుత్వం సాంకేతికత, నిధులను అందించడానికి సిద్ధంగా ఉందని వర్గాలు తెలిపాయి. ప్రతిగా జపాన్‌కు కొంత మొత్తంలో అరుదైన మట్టిని ఎగుమతి చేయాలనుకుంటోంది. కఠినమైన శిలల నుండి ఖనిజాలను వెలికితీసేందుకు ప్రత్యేక సాంకేతికత అవసరమని నివేదించబడింది, ఇది ప్రస్తుతం భారత్‌లో లేదు. ఈ విషయంపై వ్యాఖ్యలను కోరుతూ అడిగిన ప్రశ్నలకు భారత గనుల మంత్రిత్వ శాఖ, జపాన్ రాయబార కార్యాలయం స్పందించలేదు. జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నవోకి కోబయాషి మాట్లాడుతూ.. జపాన్ తన ఖనిజ సరఫరాను వైవిధ్యపరచడానికి ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ ప్రాజెక్టులను పరిశీలిస్తోందని అన్నారు. అయితే రాజస్థాన్‌లో ఏదైనా నిర్దిష్ట కంపెనీ భాగస్వామ్యాలు లేదా సాంకేతిక బదిలీల గురించి చర్చించడానికి ఆయన నిరాకరించారు. జపాన్ లాగే భారత్ కూడా చైనా నుండి



దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటోంది. ఈ లక్ష్యంతో భారతదేశం అరుదైన భూమి మూలకాలను వాటి స్వచ్ఛమైన రూపంలో ప్రాసెస్ చేయడానికి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేయాలనుకుంటోంది. ఈ ప్రయత్నంలో జపాన్ సాంకేతిక సహాయం అందించగలదు.గత వారం చైనా 20 జపనీస్ కంపెనీలకు ద్వంద్వ వినియోగ వస్తువుల ఎగుమతిని నిషేధించింది.

కంపెనీలు జపాన్ సైన్యానికి సరఫరా చేస్తున్నాయని చైనా చెబుతోంది. దీని వలన చైనా నియంత్రణ జాబితాలో ఉన్న ఏడు అరుదైన భూమి మూలకాలు, ఇతర కీలకమైన ఖనిజాల సరఫరా నుండి జపాన్ కంపెనీలను నిలిపివేయవచ్చు. అరుదైన భూమి ఖనిజాలతో పాటు, ఆఫ్రికాలో లిథియం, రాగి, కోబాల్ట్ కోసం అన్వేషించడానికి జపాన్ కూడా భారతీయ కంపెనీలతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నట్లు ఒక మూలం తెలిపింది.

# ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా
# ప్రతిరోజూ ఎంత డబ్బు ఖర్చు చేస్తోందో తెలిస్తే షాకవుతారు!



డజన్ల కొద్దీ క్షిపణులను ప్రయోగిస్తే దీనికి మాత్రమే వందల మిలియన్ల డాలర్లు ఖర్చవుతాయి. ప్రతీకార దాడులను అరికట్టే ఇంటర్‌సెప్టర్లు కూడా చాలా ఖరీదైనవి. ాఏ-3 క్షిపణికి యూనిట్‌కు వి12 నుండి 15 మిలియన్లు లేదా దాదాపు రూ.108 కోట్ల ..

: ఇరాన్ ఉ అమెరికా మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణ భౌగోళిక రాజకీయ సమీకరణాలను మార్చడమే కాకుండా వాషింగ్టన్ ఖజానాపై భారీ ఒత్తిడిని పెంచింది. ఏదైనా ఆధునిక యుద్ధంలో ప్రాథమిక నష్టాలు మానవ, వ్యూహాత్మకమైనవి. కానీ ఖర్చు మాత్రం వందల మిలియన్ల డాలర్లను చేరుకోవచ్చు.

మొదటి 24 గంటల్లో వందల మిలియన్ల డాలర్లు బిల్ అయ్యింది. రక్షణ విశ్లేషకులు, అంతర్జాతీయ మీడియా నివేదికల అంచనాల ప్రకారం, యుద్ధం జరిగిన మొదటి 24 గంటల్లో అమెరికాకు 500 నుండి 800 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 4,500 నుండి 7,200 కోట్లు) వరకు ఖర్చు అవుతుంది. ఈ మొత్తంలో క్షిపణులను ప్రయోగించడానికి అయ్యే ఖర్చు మాత్రమే కాకుండా, మొత్తం సైనిక వ్యవస్థను నిర్వహించడానికి అయ్యే ఖర్చు కూడా ఉంటుంది. టోమాహాక్ క్రూయిజ్ క్షిపణికి దాదాపు 1.5 నుండి 2 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 135 నుండి 180 మిలియన్లు) ఖర్చవుతుందని అంచనా.

ఈ బ్యాంకులో మీరు 1 లక్ష డిపాజిట్ చేస్తే రూ.41,478 రూపాయల వడ్డీ

డజన్ల కొద్దీ క్షిపణులను ప్రయోగిస్తే దీనికి మాత్రమే వందల మిలియన్ల డాలర్లు ఖర్చవుతాయి. ప్రతీకార దాడులను అరికట్టే ఇంటర్‌సెప్టర్లు కూడా చాలా ఖరీదైనవి. ాఏ-3 క్షిపణికి యూనిట్‌కు వి12 నుండి వి15 మిలియన్లు లేదా దాదాపు రూ.108 కోట్ల నుండి రూ.135 కోట్లు ఖర్చవుతుంది. పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్‌కు ఒక్కో షాట్‌కు దాదాపు వి4 మిలియన్లు ఖర్చవుతుంది.

యుద్ధం అంటే కేవలం క్షిపణుల గురించి కాదు. ఖీ-35 ఫైటర్ జెట్ గంటకు దాదాపు వి36,000 (రూ. 32.4 లక్షలు) ఖర్చవుతుంది. అయితే దీ-2 స్టెల్త్ బాంబర్ గంటకు దాదాపు వి130,000 (రూ. 1.17 కోట్లు) ఖర్చవుతుంది. లాంగ్-రేంజ్ బాంబు దాడి, వైమానిక ఇంధనం నింపడం, డ్రోన్ నిఘా, నిఘా మిషన్లు అన్నీ కలిపి బిల్లు వేగంగా పెరగడానికి కారణమవుతాయి.

రోజువారీ బర్న్ రేటు ఎంత?

ఒకటి లేదా రెండు విమాన వాహక నౌకలను పూర్తి సామర్థ్యంతో మోహరిస్తే ఒక వాహక నౌక రోజువారీ నిర్వహణ ఖర్చు వి6 నుండి వి8 మిలియన్ల వరకు (దాదాపు రూ.54 కోట్ల నుండి రూ.72 కోట్లు) నివేదికల ద్వారా తెలుస్తోంది. ఇందులో 5,000 కంటే ఎక్కువ మంది సైనిక సిబ్బంది, నౌకలు, ఎస్కార్ట్ డిస్ట్రాయర్లు, జలాంతర్గాములు, క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. స్థిరమైన సోర్టీలు, ఇంటర్‌సెప్టర్ లాంచ్‌లు, ప్రాంతీయ స్థావరాల వద్ద హై అలర్ట్‌తో కలిపితే అంచనా వేసిన రోజువారీ ఖర్చు వి200 నుండి వి300 మిలియన్లు లేదా అంతకంటే ఎక్కువకు చేరుకుంటుంది. ముఖ్యంగా క్షిపణులను ఉపయోగించడం కొనసాగిస్తే.

యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే?

కాలక్రమేణా యుద్ధ గణితం మరింత క్లిష్టంగా మారుతుంది. స్థూల అంచనాలు సూచిస్తున్నాయి:

1 నెల: వి6 నుండి వి15 బిలియన్లు (రూ. 54,000 కోట్ల నుండి రూ. 1.35 లక్షల కోట్లు)

3 నెలలు: వి20 నుండి వి45 బిలియన్లు (రూ. 1.8 లక్షల కోట్ల నుండి రూ. 4.05 లక్షల కోట్లు)

6 నెలలు: వి50 నుండి వి90 బిలియన్లు (రూ. 4.5 లక్షల కోట్ల నుండి రూ. 8.1 లక్షల కోట్లు)

1 సంవత్సరం: వి100 నుండి వి200 బిలియన్లు (రూ. 9 లక్షల కోట్ల నుండి 18 లక్షల కోట్లు) లేదా అంతకంటే ఎక్కువ కావచ్చు.

చరిత్ర ప్రకారం.. ప్రారంభ ఖర్చు ఎల్లప్పుడూ తక్కువగా కనిపిస్తుంది. ఇరాక్ యుద్ధం ప్రత్యక్ష ఖర్చు సుమారు వి2 ట్రిలియన్లు (రూ.180 లక్షల కోట్లు) చేరుకుంది.



# చెరకు సాగుకు "శ్రీ" పద్ధతి లాభదాయకం..!

చెరకు సాగులో ఎక్కువ పెట్టబడి విత్తనానికే. దీన్ని తగ్గించటానికి పలు యత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. రైతు కమతాల్లో రూపుదిద్దుకొన్న 'శ్రీ' విధానంతో (సుగర్ కేన్ రెన్యూడ్ ఇంటేన్సిఫికేషన్) విత్తనం ఖర్చు సగానికి పైగా తగ్గింది. ఈ శ్రీ పద్ధతిలో ఖర్చు తగ్గుతుంది. నీరు ఆదా అవుతుంది. అంతర పంటలకు అవకాశం ఏర్పడుతుంది. చీడ-పీడల తాకిడి తగ్గుతుంది. పంచదార నాణ్యత పెరుగుతుంది. చెరకు దిగుబడి పెరుగుతుంది. చెరకును యంత్రాలతో నరికించడానికి అనువుగా ఉంటుంది. శ్రీ పద్ధతిలో చెరకు సాగు చేయటం వల్ల పలు లాభాలున్నాయి. సాధారణ పద్ధతిలో చెరకు నాటాలంటే హెక్టారుకు దాదాపు 10 టన్నుల విత్తనం కావాలి. టన్ను విత్తనం ధర 3,000ల రూపాయలు. హెక్టారుకు సరిపడే విత్తనం ఖరీదు 30,000ల రూపాయలు. కొన్ని ప్రాంతాల్లో సెంట్లు లెక్కన విత్తనం అమ్మటం కూడా ఉంది. ఒక హెక్టారుకు 30 సెంట్ల విత్తనం కావాలి. సెంటు విత్తనం ధర 1,000 రూపాయలు. ఈ విధంగా చూసిన హెక్టారుకు 30,000ల రూపాయలవుతుంది. శ్రీ పద్ధతిలో 1,000 విత్తనం గడలు హెక్టారుకు సరిపోతాయి. వీటి ఖరీదు సుమారుగా 1,5000 రూపాయలు. ఈ విత్తనం గడల ఆకురెలచి, హేండ్ కట్టర్ సహాయంతో చెరకు కన్ను భాగం (మొలచే భాగం) అర్ధచంద్రాకారంగా వేరు చేయాలి. ఇలా వేరు చేసిన కన్నులను విత్తనంగా ఉపయోగించి, మిగిలిన చెరకు ఫ్యాక్టరీకి పంపవచ్చు.

కన్నులు వేరు చేసినా, గడలు గడలుగానే ఉంటాయి. కాబట్టి ఫ్యాక్టరీకి పంపుట సులువు. కన్నులు తీసిన చెరకును ఫ్యాక్టరీకి పంపగలిగితే హెక్టారుకు అవసరమైన విత్తనం ఖరీదు 500 రూపాయలే. ఈ సందర్భంలో రైతుల్లో ఒక అనుమానం తలెత్తుతుంది. విత్తనానికి ఉపయోగించే చెరకు లేతగా 6-7 నెలల వయస్సు కలిగి ఉంటుంది. అలాంటి చెరకులో పంచదార పాళ్ళు తక్కువగా ఉంటాయి. కాబట్టి అలాంటి లేత చెరకును ఫ్యాక్టరీలు క్రషింగ్‌కు తీసుకోవనే భయం ఉంది. నిజమే! సహజంగా విత్తనానికి ఉపయోగించేది లేత చెరకే. దానిలో పంచదార శాతం తక్కువగా ఉండడం కూడా యదార్థమే. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి, చెరకు గడలో పంచదార శాతం తక్కువగా ఉండేది మొలక వచ్చే భాగంలోనే.

పంచదార తక్కువగా ఉండే భాగాన్ని అర్ధచంద్రాకారంగా వేరు చేసి, మొక్కలు పెంచటానికి ఉపయోగించుకుంటున్నాము. అంటే చక్కరేతర పదార్థం కొంత వరకు తొలగించబడుతుంది. మిగిలిన భాగంలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పంచదార దిగుబడి శాతంలో మార్పు కనిపించదు. ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. శ్రీ చెరకు నారు పెంచటానికి లేత విత్తనమే వాడాలనే నియమం లేదు. ముదురు తోటలలోని చెరకును కూడా కన్నులు కన్నులు తీయడానికి ఉపయోగించవచ్చు. గడ మొదటి భాగంలో కొంత భాగం వ్రేళ్ళు వేసి, గిడసబారిపోయి ఉంటాయి. అలాంటి వాటిని వదిలేసి, లేత భాగంలోనికన్నులు మాత్రమే స్వీకరించాలి. ముదురు గడ చివరి నుంచి మొదలకు 15 కన్నులు తీయవచ్చు. ఈ మొదలు భాగంలో పంచదార హెచ్చుగా ఉంటుంది. అలా పంపలేక వదిలేసినా, సాధారణ పద్ధతిలో 30,000 రూపాయలు విలువైన విత్తనం అవసరమైతే, శ్రీ పద్ధతిలో నాటదానికి వెయ్యి రూపాయల ఖరీద్కైన విత్తనం సరిపోతుంది.



హెక్టారు పొలంలో నాటటానికి సుమారు 12,000 మొక్కలు అవసరం. 10,000 మొక్కలతో సాగు చేసిన రైతులు కూడా మంచి దిగుబడే సాధించారు. మనం ఎంచుకున్న 1,000 విత్తనం గడల నుంచి సజావుగా మొలకెత్తగల కన్నులు 16 వేలు లభిస్తాయి. వాటిల్లో 80 శాతం మొలకెత్తినా హెక్టారులో నాటుకోటానికి సరిపోతాయి. విత్తనం గడ నుంచి కన్నులు వేరు చేయడం, కన్నులను శుద్ధి చేయడం, శుద్ధి చేసిన కన్నులను ప్లాస్టిక్ ట్రేలలో పెంచడానికి 15 మంది ఆడ కూలీలు అవసరమవుతారు. విత్తనం కన్నులను శుద్ధి చేయడం చాలా సులభం. ప్లాస్టిక్ టబ్‌లలో సగం నీరు పోసి, ఒకో టబ్‌లో 10 గ్రాముల బావిస్టిన్ మరియు 50 గ్రాముల ఫోరేట్ గుళికలు కలిపిన ద్రావణంలో విత్తనం కన్నులు పోసి 15 నుంచి 20 నిమిషాలు ఉంచితే సరిపోతుంది. లేదా 200 లీటర్ల డ్రమ్ముల్లో 20 గ్రాముల బావిస్టిన్, 40 గ్రాముల ఫోరేట్ గుళికలు కలిపిన ద్రావణంతో విత్తనం శుద్ధి చేయాలి. చేతి సంచుల నిండా విత్తనం కన్నులు పోసి, డ్రమ్ములలోని మందు ద్రావణంతో 20 నిమిషాలుంచి, ఆ తర్వాత ట్రేలలో పేర్చుకోవాలి.

శ్రీ చెరకు మొక్కలను పెంచటానికి "కాయిర్ పిట్" బాగా పనికొస్తుంది. వాటిని నివారించుకొని, కొద్దిగా నత్రజని ద్రావణం జల్లి "కాయిర్ పిట్"ను ట్రేలలో వుండే గుంతలను సగం వరకు నింపి దానిపై శుద్ధి చేసిన విత్తనం కన్నును మొలక భాగం పైకి ఉండే విధంగా పేర్చి, ఆ పైన ఎరువుతో ట్రేలు పూర్తిగా నింపాలి. అలా నింపిన ట్రేలను ఒకదానిపై ఒకటి దొంతర్లగా పేర్చాలి. 20 ట్రేల వరకు ఎత్తుగా దొంతర్లుగా పేర్చి చుట్టూ పాలిథీన్ షీట్‌తో కప్పాలి. ట్రేల దొంతర్లలోకి గాలి జొరబడకుండా జాగ్రత్త పడాలి. రెండు, మూడు రాత్రులలా వుండే సరికి ట్రేల నుంచి మొలకలు వస్తాయి. విత్తనం స్వభావం, విత్తనం వయస్సు, గాలి జొరబడకుండా తీసుకొన్న చర్యలను బట్టి, మొలక వచ్చే వ్యవధి ఆధారపడి వుంటుంది. ట్రేలు నుంచి కనులు పొడుచుకు రావటం గమనించిన రోజు సాయంత్రం, ముందే తయారు చేసి వుంచుకొన్న బెడ్‌ల మీద వరుసగా పేర్చాలి.

ట్రేలు పేర్చిన రోజు గాని, మరుసటి రోజు ఉదయం గాని నీళ్ళు జల్లకూడదు. మరుసటి రోజు సాయంత్రం తప్పని సరిగా నీళ్ళు చల్లాలి. రోజ్ క్యాన్‌లతో కూడా నీరు చల్లవచ్చు. అలా ప్రతి రోజు సాయంత్రం నీరు చల్లాలి. మొక్కలు మారాకు తొడిగే దశలో కొద్దిగా ఎండోసల్ఫాన్ మందును నీటలోకి కలపడం అవసరం. పది లీటర్ల నీటికి 2 మి.లీ. మందు సరిపోతుంది. 10,12 రోజులకు మొలకలు రావటం పూర్తవుతుంది. కొన్ని చోట్ల కన్నులుండి, మొలకలు రాకపోవటం గమనిస్తాము. 15 రోజులు తర్వాత గ్రేడిరగ్ చేయాలి.

చిన్నగా వున్న మొక్కలను వేరే ట్రేలలోకి సర్దాలి. మొక్కలు రాని గళ్ళలో కూడా వేరే ట్రేలలో మొక్కలను తెచ్చి సర్దితే అపుడు పెద్ద మొక్కలన్నీ ఒక చోటకు, చిన్న మొక్కలన్నీ ఒక చోటకు చేరతాయి. 18, 20 రోజులు వయస్సులో మొక్కలపై చల్లే నీటిలో కొద్దిగా యూరియా కలపటం అవసరం. 28 రోజుల వయస్సు దాటిన మొక్కలను పొలంలో నాటుకోవచ్చు. అప్పటికే మొక్క వేరు గూడు కట్టుకొంటుంది. కాయిర్ పిట్ కూడా రాలిపోకుండా వుండ చుట్టుకుపోతుంది. మొక్క పట్టుకుంటే వేర్లుకు హాని జరగకుండా ఉండలా బయటకు వచ్చేస్తుంది. ట్రేల నుంచి తీయక ముందే పిలకలు వేయటం గమనించవచ్చు. 30 రోజులకు మొక్కలు తయారవుతాయి.

# రైతుకు అధిక దిగుబడికి సూచనలు..!



దేశంలో దాదాపు 80 శాతానికి పైగా చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. వీరికి పంటల బీమా, మార్కెటింగ్ సదుపాయాలు, మద్దతు ధరలు, రాయి తీల వంటి విషయాల్లో సరైన సహకారం అందడం లేదు. అనేక సంవత్సరా లుగా భూమి, నీరు వంటి సహజ వనరులను నిర్లక్ష్యం చేశాం. దీనివల్ల వాటిపై ఒత్తిడి పెరిగి, పంట దిగుబడులు పూర్తిగా పడిపోతున్నాయి. మనం అనుసరిస్తున్న నూతన విధానాలు సహజ వనరులను తక్కువ వినియోగిం చుకుంటూ.. వాతావరణానికి ఎలాంటి హాని చేయకుండా ఉండాలి. నూతన పరిజ్ఞానం, పద్ధతులు, రకాల అభివృద్ధిపైన దృష్టి సారించాలి. వ్యవసాయంలో రైతులు సుస్థిరాభివృద్ధి సాధించాలంటే అస్థిరమైన రుతుపవనాలు, మార్కెట్ సమస్యలను ఎదుర్కొనేలా సంస్థాగతమైన విధానాలను రూపొందించాలి. విశ్వవిద్యాలయాల్లో, విస్తరణ కార్యక్రమాల్లో, సహకార సంఘాల్లో చిన్న, సన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయకుండా కృషిచేస్తేనే వ్యవసాయంలో సుస్థిరాభి వృద్ధి సాధ్యమవుతుంది. తాత్కాలికంగా వచ్చే సంక్షోభాలను తట్టుకొని కరవు పరిస్థితుల్లో కూడా రైతులు ఆదాయాన్ని గడించేలా విధానాలు ఉండాలి. దేశ వ్యవసాయరంగంలో కావాల్సినంత మానవ, సాంకేతిక వనరులున్నాయి. అయితే ప్రణాళికా వేత్తలు దీన్ని వ్యాపార అవకాశాలుగా మార్చడంలో నిర్లక్ష్యం చేశారు. రెండో పంచవర్ష ప్రణాళిక నుంచి సేద్యానికి కేటాయింపులు తగ్గి చారు. పట్టణ నిరుపేదలకు చౌకగా ఆహారధాన్యాలను పంపిణీచేసే వనరు గానే వ్యవసాయరంగాన్ని చూశారు. దీనితోనే ప్రజాపంపిణీ వ్యవస్థ వచ్చింది. ఆహారధాన్యాల సేకరణ, ధరల విధానంతో రైతులు తాము పండించిన ధాన్యం రవాణాలో ఆంక్షలు విధించారు. మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా ప్రభుత్వాల తీరు మారకపోవడంతో వ్యవసాయరంగంలో ఎన్నో సమ స్యలు తలెత్తుతున్నాయి.

**అధిక ఉత్పత్తి ఖర్చులు:** సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం ఆచరణలో సరైన పరిశోధన, అభివృద్ధి లేకపోవడం. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పరచ కపోవడం. వ్యవసాయ విస్తరణ వ్యవస్థ పూర్తిగా విఫలమవ్వడం. ఎరువులపైన రాయితీ అసంబద్ధంగా ఉండటం. కాంప్లెక్సు ఎరువులు, పురుగుమందుల ధరల విధానంపై నియంత్రణ లేక పోవడం. విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం. పంట ఉత్పాదకతలు తక్కువగా ఉండటం..

**రైతుకొచ్చే వాటా స్వల్పం:** వినియోగదారుడు చెల్లించే దానిలో రైతులకు వచ్చేది చాలా తక్కువగాఉంటుంది. సింహభాగం దళారులకే వెళుతోంది.

**దీనికి కారణాలు:** రైతు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం. రైతు మార్కెట్లు లేకపోవడం. మార్కెట్ యార్డుల్లో నిల్వ సదుపాయాలు లేకపోవడం. సరైన సారథ్యం, అవగాహన లేమితో సహకార సంఘాలు విఫలమ య్యాయి.

**సూచనలు:** ఉత్పత్తి ఖర్చు తగ్గించి, ఉత్పాదకతను పెంచాలి. పెట్టుబడులు తగ్గించాలి. వ్యవసాయం సుస్థిరంగా, ఆచరణీయంగా, అనుకూలంగా ఉండాలి. ఈ దశలో పరిశోధనలు ఎక్కువగా జరగాలి. రైతుల్లో సమగ్ర సస్యరక్షణ (ఐ.పి.ఎం.) సమగ్ర పోషక యాజమాన్యంలో (ఐ.ఎన్.ఎం.) అవగాహన కల్పించేందుకు పెద్దపీట వేయాలి. పోలియో నిర్మూలనలో చేస్తున్నట్లుగా ప్రభుత్వం తీవ్రస్థాయిలో దీనిపై ప్రచారం చేయాలి. రైతులకు అవరమయ్యే విషయాలపైన ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టి వారు ఆచరించేలా ఒప్పించాలి. పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలు తమ ఇష్టానుసారంగా కాకుండా స్థానిక సమస్యల ప్రాతిపదికన పరిశోధనలు నిర్వహించాలి. ప్రభుత్వం యూరియా పైన రాయితీ తగ్గించాలి. లేదంటే దాని వాడకం. విపరీతంగా పెరిగి వాతావరణ, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. లి హానికర పురుగుమందులపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. అధిక పన్నులు విధించి వీటి ఉత్పత్తి తగ్గేవిధంగా కట్టడి చేయాలి. అత్యవసర పరిస్థితుల్లోనే రైతులు వీటిని వాడేలా చూడాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చదువులు కేవలం పట్టాల కోసమే కాకుండా స్వల్పకాలిక స్వయం ఉపాధి పరిశ్రమలు నిర్వహించుకునేందుకు వీలుగా విద్యాప్రణాళిక ఉండాలి.

వ్యవసాయంలో సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం తెలిసేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థి తుల్లో ఇది చాలా ముఖ్యం. ఉదాహరణకు వరిసాగు తీసుకుంటే రైతులు ఎకరాకు 25-30 కిలోల విత్తనంతో పెంచిన నారు వాడుతున్నారు.

# పట్టుపురుగులలో సోకే సున్నపుకట్టు

## రోగం ఎలా వస్తుంది..!



వర్షాకాలం, చలికాలాల్లో పట్టుపురుగుల పెంపకంలో సున్నపుకట్టు రోగం ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో మంచి వర్షాలు కురిసి, గాలిలో తేమ పెరిగినందున ఈ రోగం పట్టు పురుగులకు ఎక్కువగా సోకేందుకు ఆస్కారముంది. అందువల్ల వర్షాకాలం, చలికాలంలో పురుగులు ఈ రోగ బారిన పడకుండ అవగాహన కల్గి, తగిన ముందు జాగ్రత్త.

**చర్యలు పాటించాలి :** సున్నంకట్టు రోగం ఎలా సోకుతుంది? పట్టు పురుగులకు సున్నంకట్టు రోగం బావిరియా బాసియానా అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. ఇది అంటువ్యాధి. రోగగ్రస్త పురుగులు ఆరోగ్యవంతమైన పురుగుల దేహానికి తగిలినా అంటుకున్నా ఈ రోగం సోకుతుంది. ఈ రోగం పట్టుపురుగు లకే కాక మల్బరీ, ఇతర తోటల్లోని కీటకాలకూ సోకుతుంది. రోగ లక్షణాలు: ఈ రోగం సోకిన పట్టుపురుగులు మొదట మెత్తబడి చనిపోతాయి. చనిపోయిన పురుగులు దేహం నెమ్మదిగా గట్టిపడి, దేహం నుంచి శిలీంద్రజాలం బయటికి చొచ్చుకొని వచ్చి దేహమంతా తెల్లనిసుద్దముక్కవలె మారుతుంది. పురుగులు మొదట గోధుమరంగుతో గృహ పట్టు కూడిన పింక్ రంగులోకి మారుతాయి. ఈ రంగు ఒకరకమైన బ్యాక్టీరియా (సెర్రిషియా మార్సిసెన్స్) వల్ల వస్తుంది. తరువాత క్రమంగా కొన్ని వల్ల శిలీంద్రజాలం దేహమంతా కప్పి వెలువ ఆ. ఈ తెల్లని సుద్దముక్కవలె మారుతుంది.

రోగవ్యాప్తి: రోగ వ్యాప్తికి మూలాధారం రోగగ్రస్త పురుగులు, ఇతర కీటకాలైన ఆకు చుట్టు పురుగు ఎర్రగొం గళి పురుగులు మొదలైనవి. ఈ రోగ గ్రస్త పురుగులపై ఉన్న అసంఖ్యాక జాగ్రత్త శిలీంద్ర కొనిడియాలు తేలికగా , గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. కొన్నిసార్లు పల్లెలోని రైతుల గృహాల్లోకి కూడా ఇవి వ్యాపిస్తుంటాయి. పురుగుల 5వ దశలో (ఆఖరి బ్యాక్తి దశలో) ఈ రోగం సోకితే, చనిపో సెన్స్) ఒక పురుగు దేహం నుంచి కొన్ని కోట్ల శిలీంద్ర కొనిడియాలు వెలువడుతాయి. ప్రతి ఒక కొనిడియారోగాన్ని కలిగించే సామ ర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇతర కీటకాలనుంచి ఈ రోగం సోకకుండా పట్టుపురుగులను కాపాడాలి. దీనికోసం మల్బరీ, ఇతర తోటలోని కీటకాలను నివారించాలి. పట్టుపురుగుల పడకల నుంచి రోగగ్రస్థ పురుగులు చనిపోయి గట్టి ఏర్ప పడకముందే వాటిని తీసివేసి, వాటిపై శిలీంద్ర నాశక పొడులను చల్లి తరువాత కాల్చివేయాలి. రోగ గ్రస్థ పురుగులను బయట పడవేయాలి. మిశ్రమం తయారీ: 2 శాతం కాప్టాన్ సున్నపు పొడి , 2 పాళ్ళ కాప్టాన్ పొడిని 98 పాళ్ళ సున్నపు పొడినందు (20 గ్రా. కాప్టాను 980 గ్రా. సున్నపుపా డిలో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) బాగా కలపాలి. 2 శాతం డైథేన్ ఎం-45 కెవొలిన్ మిశ్రమం: 2 పాళ్ళ డైథేన్ ఎం-45 పొడిని 98 పాళ్ళ కెవొలిన్ (20గ్రా. డైథేన్ ఎం-45ను 980 గ్రా. కెవొలిన్ పొడితో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) పొడి తో కలపాలి.

# కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!



కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభైతొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవైనాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హొటళ్ళలోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హొమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అని అన్నారు మహాత్మా జ్యోతిరావు ఫూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైన గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఏం చెప్పారో గమనించండి... "బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90శాతం ప్రజలకు రెండువేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలమయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.

మంత్రాలయ మఠంలో– చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఉద్చడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్టులుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృధా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన, దళితులయినా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలెంటీర్‌లు దళితుల ఇండ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఊళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పూ? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లోనే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తలవంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పరిపాలకులు సిగ్గుపడాలి!

కర్నాటకలో కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమాన విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేండ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా... ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని... అందుకు 25వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంతశక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు – గోరుతో పోయేది గొడ్డళ్ళదాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపాడు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశాడు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయేండ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసననొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి' – అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చల్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశాడు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృధా కదా మిత్రోఁ?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర–నిమ్న వర్గాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్గానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే – అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది – మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే – అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషలంతా సమానులే– అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం... అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధిజ్ఞానం పెరుగుతుంది. రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు.

'పోనీలే – నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో" – అని ముఖం మాడ్చుకుని, ముఖం కూడా తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ... భగవద్గీతలోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముందు అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది– అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే – మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు – మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వుకొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు – బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడ గూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం– (త్రిన్ష:9/93) పురుషులు 24–30ఏళ్ళ వయసులో 8–12ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలి. ఇదే కాక 3–4 ఏళ్ళ బాలికలకు 7–8ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో కొనసాగింది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

నేను విప్లవ కారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికీ అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతి స్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే!

## పుత్తడిబొమ్మ



పరిమళిస్తూ పువ్వులు పూస్తున్నాయ
పవన తరంగాలు పలుకరిస్తున్నాయ
పిల్లకాలువ పరుగులు పులకరిస్తున్నాయ
కోకిలమ్మ పాటలు వీనులవిందు
చేస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
మమతల కోవెలలోని తలపులు
తెరవలేదే?

గోదారమ్మ హొయలు
పరుగులెడుతున్నాయ
చెట్లు కదిలి వానచినుకులు
తడిపేస్తున్నాయ
అందెల సవ్వడులు ఘల్లుమంటున్నాయ
అందమైన కురులు
సిగ్గులొలుకుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కొలనులో విరిసిన తామరులు
పలుకలేదే?


ఇంద్రధనుస్సులోని రంగులు
కుంచెకంటాయ
పురివిప్పి మయూరములు
ఆటలాడుతున్నాయ
గువ్వా గోరింకలు గూటికి చేరుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కమ్మని కలలుగన్న నా కంటికి
నిదురలేదే?

లేగదూడలు పాలకు చిందులేస్తున్నాయ
కడలి కెరటాలు తీరాన్ని తాకుతున్నాయ
తారకలు నింగిలో
మిలమిలమెరుస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
తరుముతున్న తరంగాలు నిలకడగ
నిలువలేదే?

ఉత్తరాలన్నీ పుస్తకాలుగా మారుతున్నాయ
చెదలు పట్టిన కాగితాలు
చిరిగిపోతున్నాయ
ఎదురుచూపులతో కళ్ళు
అలసిపోతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడి బొమ్మ
కానరాదే?
కథ కంచికి చేరుతుంటే చివరి చరణం
పాడలేదే!

# బాలసాహిత్యంలో కాల్పనిక కథల పాత్ర

తెలుగులో కథ లేదా కత ఒక సాహితీ ప్రక్రియ. తెలుగు అకాడమీ నిఘంటువు ప్రకారం కథ అనగా కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్యగ్రంథం. కథ అంటే నీతి. కథ ఒక రీతి. కథ అంటే నిజాయితీ. పిల్లలను చేరదీసి కథలు చెప్తే ఆ కథలే పిల్లలను వేలుపట్టి నడిపిస్తాయి. నీతి చంద్రికలై దారి చూపుతాయి. రోబోటిక్ యుగంలో ఉన్నా అంతరిక్షం లో విహరించిన బేతాళ కథలు చెప్పాల్సిందే. చందమామ వంటి పుస్తకాలు చదవాల్సిందే ఎందుకంటే ఆ కాల్పనిక శక్తే మానవజాతిని ఇంతవరకు నడిపించింది. పసిమనసుల్లో ఎన్నో ఆలోచనలు రేకెత్తింపచేసింది. ఎందుకు? ఏమిటి? ఎలా అన్న ప్రశ్నలు ఉదయింపచేసి పరిష్కారాలను ప్రసరింప చేసింది. అందుకే కథలు చెప్పకు అని పిల్లలను చిన్నబుచ్చకూడదు. వాళ్ళు చెప్పింది సావధానంగా వినాలి. మెచ్చుకోవాలి అప్పుడే వారి కళ్ళల్లోని వెలుగును మనం చూడగలుగుతాం. కథలు మేలుకొలుపులు. వినేకొద్దీ ఇంకా వినాలనిపిస్తాయి. చదివేకొద్దీ ఇంకా చదవాలనిపిస్తాయి. చెప్పేకొద్దీ ఇంకా చెప్పాలనిపిస్తాయి. తాతయ్య కథ చెప్తూ ఉంటే చందమామకి కునుకు రావాలి కాని మనవలకి రాదు. జీవితాంతం చెప్పినా తరగని కథలు పిల్లలకి దారిచూపే వెలుగురేఖలు. "జ్ఞానం కంటే ఊహాశక్తి చాలా గొప్పది" అన్నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. ఈ మాట అక్షరాల నిజం. పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించడానికి కథ చెప్పడం ఓ చక్కని మార్గం. ఆయన మరొక మాట కూడా చెప్పారు" మీ పిల్లలు తెలివైనవాళ్లుగా ఎదగాలను కుంటే వాళ్లకు మంచి కాల్పనిక కథలను చదివి వినిపించండి అని. కాల్పనిక కథలకు ఉండే గొప్పతనం అటువంటిది. అనగా అనగా అనగానే పిల్లలు ఊహా ప్రపంచంలోకి వెళ్ళిపోతారు కథలోని పాత్రల్లో తమని తాము ఊహించుకుంటారు. దృశ్యాన్ని చూస్తే అనుభూతి లభిస్తుంది కానీ ఆలోచించే అవసరం ఎక్కువ ఉండదు. అయితే కథ చెప్పడం, చదవడం, వినడం వల్ల పిల్లల్లో కాల్పనిక జగత్తు విస్తృతవౌతుంది. సృజనాత్మక సామర్థ్యం పెరుగుతుంది. కథ వింటూ ఎన్నో ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. దానివల్ల ఆలోచనా పరిధి పెరుగుతుంది. ప్రశ్నించే తత్వంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది. అన్నిటికీ మించి వివిధ పదాలను పరిచయంచేస్తూ భాషా సంపత్తిని పెంచడానికి కథలు దోహదపడతాయి. పిల్లల్లో కల్పనాశక్తి అధికంగా ఉంటుంది. వాళ్ళు చిత్రవిచిత్రంగా ఊహించగలరు. ఆ ఊహలకు ప్రాణం పోయగలిగితే ఆ కల్పనాశక్తి బయటకు లాగగలిగితే వాళ్ళు కవులుగా, కళాకారులుగా, భావకులుగా తయారుకాగలరు. మానవత కలిగిన మంచి మనుషులుగా రూపు దిద్దుకుంటారు. సరియైన సూచన కాని ఆధారంకాని లేకుండా వారి కల్పనకు ఊపిరిపోయలేము. కొన్ని ఆధారాలు ఇచ్చి కథలు అల్లమనాలి. ఈ కథలు మనం అనుకున్న విధంగా ఉండాలని భావించకూడదువారికి ఇష్టమైన రీతిలో ఊహించనివ్వాలి. వాటిని భాషా నైపుణ్యపు అభ్యసనాలుగా మార్చగూడదు. మాస్టారూ మేం పిల్లలం పువ్వుల్లాంటిపిల్లలం, పిట్టల్లాంటి పిల్లలం, మమ్మల్ని పువ్వులానే చూడండి గుభాళిస్తూ వికసిస్తాం. పిట్టల్లానే ప్రేమించండి రెక్కలువిప్పి దూసుకెళతాం మమ్మల్ని భయపెట్టకండి ఆలోచించనివ్వండి ఆకాశపుటంచులు చూస్తాం. మాకు స్వేచ్ఛనివ్వండి పురివిప్పి రంగులజల్లు కురిపిస్తాం. మమ్మల్ని ఆడుకోనివ్వండి ఆటల్లోనే పాఠాలు నేర్చుకుంటాం. పాడుకోనివ్వండి పాటల్లోనే ప్రపంచాన్ని తెలుసుకుంటాం అంటోంది పిల్లల అంతరంగం. అందుకే



ఉపాధ్యాయులైనా తల్లిదండ్రులైనా వారికి తగిన స్వేచ్ఛనిచ్చి భయంలేకుండా మాట్లాడనివ్వాలి. కథలవల్ల పఠనాసక్తి పెరుగుతుంది. వ్యక్తిత్వ నిర్మాణం జరగాలంటే కాల్పనిక కథలు తప్పనిసరిగా చదివించాలి. అందుకే బాలసాహిత్యంలో కాల్పనిక కథలకే పట్టం కట్టడం జరిగింది. అందులోనూ పేదరాసిపెద్దమ్మ కథలన్నా, పంచతంత్ర కథలన్నా, భేతాళ కథలన్నా పిల్లలు చెవికోసుకుంటారు. రాకుమారులు మాంత్రికుల కథల్లో చాలాసార్లు పేదరాసి పెద్దమ్మ కనిపిస్తుంది. మంచి వాళ్లందరికీ తలలో నాలుకలా ఉండే ఆమెకి తెలియని విషయమే ఉండదు. తన దగ్గరికి వచ్చేవారికి తగిన సలహాలనిస్తూ సమస్యలనుంచి గట్టెక్కిస్తుంది. ఇలాంటి కథలు చదవడం, వినడం వల్ల పరోపకారబుద్ధి సమస్యా పరిష్కారం పిల్లల్లో అలవడతాయి. పిల్లల్ని ఊహాలోకాల్లో విహరింపచేసే కథల్లో ముఖ్యమైనవి జానపద కథలు. ఇవి చదవడం వల్ల రాజుల సాహసాలు, విశాల హృదయం, ముందుచూపు, మంత్రుల బుద్ధికుశలత, విదూషకుల హాస్యచతురత వంటివి జానపద కథల్లో చదివి పిల్లలు ఉత్తేజితులౌతారు. రోజువారీ దినచర్యలో విసుగెత్తిపోయినపుడు ఊహాశక్తి మందగిస్తుంది సరిగ్గా అలాంటప్పుడే రెక్కలు కట్టుకుని ఎక్కడికైనా ఎగిరిపోవాలనిపిస్తుంది. ఆ సమయంలో కాల్పనిక కథ చదివినట్లయితే అకస్మాత్తుగా ఏ పిల్ల పిశాచమో ప్రత్యక్షమై అడవిలోకి తీసుకెళ్లి మర్రిచెట్టు తొర్రలోని రత్న రాశులని చూపించవచ్చు. కోరిన చోటికి చిటికెలో చేర్చే పావుకోళ్లు సొంతం కావచ్చు. రెక్కల గుర్రాలు, పుష్పకవిమానాలు, పరకాయప్రవేశాలు ఇంకా అనేకానేక అలౌకిక అనుభూతుల్ని కలుగజేసే సమ్మోహనాశక్తి కాల్పనిక కథలకుంది. "చీమలచేత, పక్షులచేత మాట్లాడించడంలోనే గొప్పతనముంది" అంటారు గోల్డ్‌స్మిత్ అనే రచయిత. పిల్లలు సాధారణంగా జానపద కథలు ఇష్టపడతారు. జానపదకథలన్నీ అద్భుతరసాన్ని కలిగి ఉంటాయి. ఈ కథలు పిల్లల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకుని పోతాయి. వాళ్ళల్లో ఊహాశక్తిని పెంపొందింపచేస్తాయి అందువల్ల పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. మామూలుగా కనిపించనటువంటి ఆకాశంలో ఎగిరే చాప, మంత్రదండం, నీళ్లను మంత్రించి జల్లితే మనిషి జంతువుగా మారడం లాంటివి పిల్లలకి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భేతాళ కథలని కూడా పిల్లలు ఎంతగానో ఇష్టపడతారు. ఈ కథల్లోని భేతాళుని ప్రశ్నలకు రకరకాల సమాధానాలు ఊహిస్తారు పిల్లలు. పిల్లల ఊహలకందని విధంగా జవాబు చెప్తాడు విక్రమార్కుడు. అదే పిల్లలకి ఆసక్తిని కలిగిస్తుంది. ఈ కథల్లో తార్కికభావన ధర్మసందేశం మొదలగునవి ఉంటాయి. ఈ రకమైన కాల్పనిక కథలు పిల్లల మనసులమీద చెరగని ముద్రవేస్తాయి. అదే విధంగా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయి. చదువులో రాణించినా రాణించకపోయినా ఈ బాలసాహిత్యం చదివినవారు మాత్రం గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారు. పిల్లల మనోవికాసానికి, ఆనందానుభూతికి, కలలను సాకారం చేసుకోవడానికి కాల్పనిక కథలు ఎంతగానో దోహదపడ తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే కాల్పనిక కథలకు బాలసాహిత్యంలో ప్రత్యేకమైన స్థానముంది.

# ఖమేనీ హత్యకు డోనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన చట్టాన్ని ఉల్లంఘించారా..?



ఖమేనీ హత్యకు డోనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన చట్టాన్ని ఉల్లంఘించారా..? రుజువైతే శిక్ష తప్పదా..?

ఫిబ్రవరి 28న అమెరికా – ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్‌పై సైనిక దాడిని ప్రారంభించాయి. ఈ దాడిలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ సంఘటన సైనికపరంగానే కాకుండా చట్టపరంగా.. రాజ్యాంగపరంగా కూడా ఒక ప్రధాన సమస్యగా మారింది. ఈ యుద్ధానికి అమెరికా కాంగ్రెస్ లేదా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అనుమతి ఇవ్వలేదని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

ఫిబ్రవరి 28న అమెరికా ఉ ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్‌పై సైనిక దాడిని ప్రారంభించాయి. ఈ దాడిలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ సంఘటన సైనికపరంగానే కాకుండా చట్టపరంగా.. రాజ్యాంగపరంగా కూడా ఒక ప్రధాన సమస్యగా మారింది. ఈ యుద్ధానికి అమెరికా కాంగ్రెస్ లేదా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అనుమతి ఇవ్వలేదని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

1970లలో, చర్చి కమిటీ దర్యాప్తులో జ×ూ శీతల యుద్ధ సమయంలో కొంతమంది విదేశీ నాయకులను హత్య చేయడానికి కుట్రలు పన్నిందని వెల్లడైంది. 1979లో, అప్పటి అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ ఒక ఉత్తర్వును జారీ చేశారు. దీనిని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 12333గా పిలుస్తారు. ఈ నేపథ్యంలోనే ఏ ఖూ ఏజెన్సీ కూడా విదేశీ నాయకుడిని హత్య చేయదని, అలాంటి కుట్రలో పాల్గొనదని స్పష్టంగా పేర్కొంది. అయితే, అది హత్యకు స్పష్టమైన నిర్వచనాన్ని వెల్లడించలేదు.

న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, ఖమేనీ హత్య ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఉండవచ్చు. ఖమేనీ కదలికలను జ×ూ పర్యవేక్షిస్తోందని, అతని స్థానాన్ని ఇజ్రాయెల్‌కు అందించిందని కథనంలో పేర్కొంది. ఆ సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్ దాడి చేసింది. ఇది నిజమైతే, దాడికి సహాయం చేసినందుకు అమెరికా కూడా చట్టబద్ధంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

ఖమేనీ హోదా గురించి చట్టపరమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అతను సైనిక యూనిఫాంలో లేడు, అంటే సాంకేతికంగా అతను ఒక పౌరుడు. అయితే, అతను ఇరాన్ సాయుధ దళాలకు సుప్రీం కమాండర్ కూడా, అధ్యక్షుడు యునైటెడ్ స్టేట్స్‌లో సైన్యానికి కమాండర్–ఇన్–చీఫ్ అయినట్లే..! యుద్ధ సమయంలో సైనిక కమాండర్‌ను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టం ప్రకారం చట్టబద్ధమైనదిగా పరిగణిస్తారు. అయితే, ఇక్కడ సమస్య ఏమిటంటే ఖమేనీని చంపిన దాడి యుద్ధానికి నాంది, అంటే ఆ సమయంలో అధికారిక యుద్ధం జరగలేదు. శాంతి సమయంలో ఒక విదేశీ నాయకుడిని హత్య చేయడం అంతర్జాతీయ చట్టం ప్రకారం చట్టవిరుద్ధం. ఆ దేశ నాయకుడు వెంటనే దాడి చేయబోతున్నట్లయితే తప్ప దాడికి తెగబడకూడదని చట్టాలు చెబుతున్నాయంటున్నా రాజకీయ విశ్లేషకులు.అమెరికా దళాలను, స్థావరాలను రక్షించడానికి కమాండర్–ఇన్–చీఫ్ హోదాలో తాను వ్యవహరించానని ట్రంప్ అన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు, దీర్ఘ శ్రేణి క్షిపణులను అభివృద్ధి చేస్తోందని, ఇది అమెరికా, మధ్యప్రాచ్యానికి ముప్పుగా పరిణమిస్తోందని ఆయన అన్నారు. ఇరాన్ హెచ్చరికలను కూడా పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇదిలావుంటే, ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రకారం, ఏ దేశం కూడా ఆత్మరక్షణ కోసం లేదా భద్రతా మండలి అనుమతితో తప్ప మరొక దేశ భూభాగంపై బలప్రయోగం చేయకూడదు. అసలు దాడి ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించినట్లయితే, దాని కింద జరిగిన హత్య కూడా చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుందని న్యాయ నిపుణురాలు రెబెక్కా ఇంగర్ అన్నారు. చట్టవిరుద్ధమైన యుద్ధాన్ని ప్రారంభించి, తరువాత దానిని సమర్థించే హక్కు ఏ దేశానికీ లేదని ఆమె స్పష్టం చేశారు. ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీనేజాద్ కూడా దాడిలో మరణించారు. ఆ సమయంలో ఆయన ఎటువంటి సైనిక పాత్రలో లేకపోవడంతో, ఆయనను లక్ష్యంగా చేసుకోవడానికి చట్టపరమైన ఆధారం మరింత బలహీనమైంది. ట్రంప్ కూడా అమెరికా చట్టం ప్రకారం ప్రశ్నలను ఎదుర్కొంటున్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం, కాంగ్రెస్‌కు యుద్ధం ప్రకటించే అధికారం ఉంది. అయితే, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత, అనేక మంది అధ్యక్షులు అధికారిక ప్రకటన లేకుండా పరిమిత సైనిక చర్య తీసుకున్నారు.

1973 యుద్ధ అధికారాల చట్టం తరువాత, పెర్షియన్ గల్ఫ్ యుద్ధం, ఇరాక్ యుద్ధం వంటి ప్రధాన యుద్ధాలకు సాధారణంగా అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం అవసరం. ఇరాన్‌పై ఈ చర్య ఆ చట్టం తర్వాత అతిపెద్ద ఏకపక్ష సైనిక చర్యగా పరిగణిస్తున్నారు. 2020లో, ట్రంప్ ఇరాక్‌లో వైమానిక దాడిలో ఇరానియన్ జనరల్ ఖాసేం సోలైమానిని కూడా చంపారు. ఆ సమయంలో న్యాయ శాఖ మెమో ఆ చర్యను సమర్థించింది, కానీ అది హత్యకు సంబంధించి స్పష్టత ఇవ్వలేదు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 12333 ఉల్లంఘన రుజువైతే ఏ శిక్ష విధించబడుతుందనేది ఇప్పుడు ప్రశ్న. సాధారణంగా, ఇటువంటి కేసులలో క్రిమినల్ శిక్ష కంటే ఎక్కువ రాజకీయ, రాజ్యాంగ వివాదం రాజుకునే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**జస్ట్ 60 సెకన్లలోనే.. ఖమేనీని చంపడానికి అమెరికా ఎంత ఖర్చు చేసిందో తెలుసా..?**

: టెహ్రాన్ గల్లీలు.. ట్రాఫిక్ కెమెరాలు.. చివరికి సుప్రీం లీడర్ భద్రతా సిబ్బంది మొబైల్ ఫోన్లు.. ఏవీ ఇజ్రాయెల్ నిఘా కళ్ల నుంచి తప్పించుకోలేకపోయాయి. ఖమేనీ ఎప్పుడు బయటకు వస్తారు? ఎక్కడ సమావేశమవుతారు? ఇలా ప్రతి అడుగును ట్రాక్ చేసిన ఇజ్రాయెల్.. అమెరికాతో కలిసి అనుకున్నది సాధించింది. దీనికి అగ్రరాజ్యం ఎంత ఖర్చు చేసింది..? అనేది తెలుసుకుందాం..

జస్ట్ 60 సెకన్లలోనే.. ఖమేనీని చంపడానికి అమెరికా ఎంత ఖర్చు చేసిందో తెలుసా..?



ఎశీష వీబఎష్ట్ర ఖం రాజూవత్ ఎశీ ఖఱశ్రీశ్రీ ఖష్టుఎవఅవఱ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ శత్రుదేశాలకు ఎలా టార్గెట్ అయ్యారు? అత్యాధునిక భద్రత ఉన్నా ఇజ్రాయెల్ క్షిపణులు ఆయనను ఎలా వెతుక్కుంటూ వెళ్లాయి? ఈ ప్రశ్నలకు ఇప్పుడు సంచలన సమాధానాలు దొరుకుతున్నాయి. ఖమేనీ నివాసం ఉండే కాంపౌండ్ నుంచి ఆయన వాడే కమ్యూనికేషన్ సిస్టమ్స్ వరకు ప్రతిదీ ఏళ్ల తరబడి ఇజ్రాయెల్ నిఘా నీడలోనే ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. టెహ్రాన్ నగరంలోని ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్‌ను, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను ఇజ్రాయెల్ నిఘా విభాగం చాలా కాలం క్రితమే హ్యాక్ చేసింది. ఖమేనీ భద్రతా సిబ్బంది వాహనాలను ఎక్కడ పార్క్ చేస్తారు? ఆయన ఎప్పుడు బయటకు వస్తారు? ఎవరిని కలుస్తారు? ఇలా ప్రతి కదలికను ఏళ్లపాటు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్ ద్వారా నిశితంగా గమనించింది.

అంతా 60 సెకన్లలోనే..

"మాకు మా సొంత నగరం జెరూసలేం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గల్లీల గురించి కూడా అంతే తెలుసు" అని ఇజ్రాయెల్ అధికారులు గర్వంగా చెబుతున్నారంటే నిఘా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇరాన్‌లో శనివారం పనిదినం. ప్రతి శనివారం ఖమేనీ తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ముందే తెలుసుకున్న అమెరికా–ఇజ్రాయెల్ దళాలు.. ఫిబ్రవరి 28న ఖచ్చితత్వంతో దాడులు చేశాయి.

అమెరికా నిఘా సంస్థ జ×ూ ఇచ్చిన పక్కా సమాచారంతో కేవలం 60 సెకన్లలోనే ఖమేనీతో పాటు ఇరాన్ అగ్రశ్రేణి సైనిక నాయకత్వాన్ని ఇజ్రాయెల్ కోలుకోలేని దెబ్బ తీసింది.స్త్ర

ఖర్చులోనూ అగ్రరాజ్యమే

ఈ యుద్ధం అమెరికాపై భారీ ఆర్థిక భారాన్ని మోపుతోంది. గణాంకాల ప్రకారం.. ఆపరేషన్ మొదలైన మొదటి రోజే అమెరికా దాదాపు 779 మిలియన్ డాలర్లు అంటే రూ. 7,000 కోట్లు ఖర్చు చేసింది. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి భారీ యుద్ధ నౌకల నిర్వహణకే రోజుకు రూ. 59 కోట్లు ఖర్చవుతోంది. బలగాల మోహరింపు కోసం అదనంగా మరో రూ.5,700 కోట్లు వెచ్చించినట్లు రక్షణ నిపుణులు చెబుతున్నారు.

ఆయుధాల కొరత.. అమెరికాకు కొత్త చిక్కు

డబ్బు కంటే కూడా అమెరికాను ఇప్పుడు ఆయుధాల నష్టం కలవరపెడుతోంది. దాడుల క్రమంలో కువైట్‌లో మూడు అమెరికా యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఉక్రెయిన్, ఇండో–పసిఫిక్ ప్రాంతాల్లో ఇప్పటికే తన ఆయుధ వ్యవస్థలను మోహరించిన అమెరికాకు, ఇరాన్ యుద్ధం సుదీర్ఘంగా కొనసాగితే క్షిపణి రక్షణ వ్యవస్థల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఇరాన్ పట్ల రష్యా, చైనా వంటి దేశాలు కేవలం ఖండనలకే పరిమితం కావడం ఆ దేశాన్ని మరింత కష్టాల్లోకి నెట్టింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్లు ఈ యుద్ధం మరో నాలుగు వారాలు కొనసాగితే మధ్యప్రాచ్య పటమే

# యుద్ధంలో న్యూక్లియర్ ఆయుధాలు ఎంట్రీ ఇచ్చేశాయా..?

ఒకే రోజు రెండు చోట్ల భూకంపాలు.. యుద్ధంలో న్యూక్లియర్ ఆయుధాలు ఎంట్రీ ఇచ్చేశాయా..?

ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం అణుయుద్ధంగా మారుతుందన్న అనుమానాలు కలుగుతున్నాయి. అటు అమెరికా, ఇటు ఇరాన్ అణుపరీక్షలు చేసినట్టు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే ఇరాన్ మాత్రం ఈ వార్తల్లో నిజం లేదని అంటోంది. ఓవైపు అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం సాగుతున్న వేళ ఇరాన్‌ను భారీ భూకంపం వణికించింది.


ఇరాన్, అమెరికా-ఇజ్రయెల్ యుద్ధం న్యూక్లియర్ వార్‌గా మారుతోందా ? అటు అమెరికా ఇటు ఇరాన్‌లో ఒకే రోజు భూప్రకంపనలు రావడం తీవ్ర కలకలం రేపింది. రెండు దేశాలు కూడా అణుపరీక్షలు నిర్వహించినట్టు అనుమానాలు కలుగుతున్నాయి. ఓవైపు అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం సాగుతున్న వేళ ఇరాన్‌ను భారీ భూకంపం వణికించింది. భూకంప తీవ్రత 4.3గా నమోదయ్యింది. గెరాష్ ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.

ఇరాన్‌లో భూకంపంపై పలువురు నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ అణు పరీక్షలు చేసినట్టు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే ఈ వార్తల్లో నిజం లేదని మరికొందరు నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ అణు పరీక్షలు చేసినట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదని చెబుతున్నారు. రష్యా కూడా ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తున్నట్టు ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడించింది.

అమెరికా మాత్రం ఇరాన్ న్యూక్లియర్ బాంబు తయారీని 90 శాతం పూర్తి చేసినట్టు అనుమానిస్తోంది. మరికొన్ని వారాల్లో బాంబు తయారీని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ×=+జ ధృఢ సంకల్పంతో ఉన్నట్టు చెబుతున్నారు. భారత్‌లో ఇరాన్ రాయబారి మాత్రం ఈ వార్తలను తోసిపుచ్చారు. తాము ఎలాంటి అణ్వాయుధాలను తయారు చేయడం లేదన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయడం లేదని ×ూజూా మరోసారి ప్రకటించింది. అణ్వాయుధాలను తయారు చేసే ఉద్దేశ్యం ఇరాన్‌కు లేదని పలుమార్లు ప్రకటించారు. కాని కొన్నిసార్లు ఈ వ్యాఖ్యలను తప్పుదోవ పట్టిస్తారని ఆయన అన్నారు. మరోవైపు అమెరికా లోని నెవెడా అణు కేంద్రం దగ్గర కూడా భూ ప్రకంపనలు సంచలనం రేపాయి. అమెరికా కూడా అణుపరీక్షలు చేసినట్టు అనుమానాలు కలుగుతున్నాయి. ఇరాన్‌తో యుద్ధం వేళ మరిన్ని అణ్వాయుధాలను తయారు చేయాలన్న లక్ష్యంతో ట్రంప్ సర్కార్ పనిచేస్తునట్టు తెలుస్తోంది.

ఇదిలావుంటే, ఇరాన్‌లోని మరో న్యూక్లియర్ పవర్ ప్లాంట్ డేంజర్ జోన్‌లోకి వెళ్లింది. ఇరాన్‌లోని తీర ప్రాంత నగరం బుషెహర్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. నేవల్ బేస్ లక్ష్యంగా మిస్సైళ్లతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. న్యూక్లియర్ ప్లాంట్ పక్కనే ఉన్న నావెల్ బేస్ పోర్ట్ ధ్వంసమైంది.





నావెల్ బేస్ పోర్ట్‌కు సమీపంలోనే రష్యా సహాయంతో నిర్మించిన బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఉంది. ఇజ్రాయెల్ దాడులతో న్యూక్లియర్ ప్లాంట్‌కు ముప్పు పొంచి ఉంది. ఏ క్షణమైనా.. ఏమైనా జరిగే ప్రమాదం ఉండటంతో.. తక్షణమే సిబ్బందిని పవర్ ప్లాంట్ నుంచి వెళ్లిపోవాల్సిందిగా రష్యా ఆదేశించింది. ఇరాన్‌ను సైతం రష్యా అప్రమత్తం చేసింది. మరోవైపు ఇరాన్‌లోని నతాంజ్ న్యూక్లియర్ ప్లాంట్‌పై ఇప్పటికే దాడి జరిగింది. ఇప్పుడు బుషెహర్ న్యూక్లియర్ ప్లాంట్ కూడా ప్రమాదపు అంచుల్లో ఉంది.

## కొత్త సుప్రీం ఎన్నుకునేందుకు నిపుణుల సమావేశం.. అసెంబ్లీ భవనంపై వైమానిక దాడి



ఇరాన్‌లోని కోమ్ నగరంలోని ఇరాన్ నిపుణుల సభపై అమెరికా - ఇజ్రాయెల్ దళాలు మరోసారి దాడి చేశాయి. ఇస్లామిక్ రిపబ్లిక్ తదుపరి సుప్రీం నాయకుడిని ఎన్నుకోవడానికి సమావేశమైన నిపుణుల సభను వైమానిక దాడిలో లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీలోని అనేక మంది సభ్యులు మరణించారని, పదుల సంఖ్యలో గాయపడ్డారని స్థానిక మీడియా పేర్కొంది. ఇరాన్‌లోని కోమ్ నగరంలోని ఇరాన్ నిపుణుల సభపై అమెరికా ఉ ఇజ్రాయెల్ దళాలు మరోసారి దాడి చేశాయి. ఇస్లామిక్ రిపబ్లిక్ తదుపరి సుప్రీం నాయకుడిని ఎన్నుకోవడానికి సమావేశమైన నిపుణుల సభను వైమానిక దాడిలో లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీలోని అనేక మంది సభ్యులు మరణించారని, పదుల సంఖ్యలో గాయపడ్డారని స్థానిక మీడియా పేర్కొంది. ఇరాన్‌కు చెందిన తస్నిమ్ వార్తా సంస్థ, టెలిగ్రామ్ ఛానల్ అయిన ్గంఎ ప్రకారం, దేశ కొత్త సుప్రీం నాయకుడిని ఎన్నుకోవడానికి సీనియర్ మత నాయకులు మంగళవారం (మార్చి 3) ఈ ప్రదేశంలో సమావేశం కావాలని నిర్ణయించారు. దానికి కొద్దిసేపటి ముందు ఇజ్రాయెల్ వైమానిక దాడి ప్రారంభించింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, సుప్రీం లీడర్‌ను నిపుణుల అసెంబ్లీ నియమిస్తుంది. పర్యవేక్షిస్తుంది. నిపుణుల అసెంబ్లీలో 88 మంది సభ్యులు ఉన్నారు. అయితే దాని ప్రస్తుత సభ్యత్వానికి సంబంధించి ఎటువంటి సమాచారం విడుదల కాలేదు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం జరిగిన మొదటి రోజు శనివారం (ఫిబ్రవరి 28) జరిగిన దాడిలో మరణించారు. అప్పటి నుండి సుప్రీం లీడర్ పదవి ఖాళీగా ఉంది. ఖమేనీ మరణం తరువాత, ఇరాన్‌లో తాత్కాలిక నాయకత్వ మండలి ఏర్పడింది. ఇందులో ముగ్గురు సభ్యులు ఉన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఘోలం హుస్సేన్ మొహ్సేని ఎజాయ్, గార్డియన్ కౌన్సిల్ సభ్యుడు అలీ రెజా అరాఫీ. తాత్కాలిక నాయకత్వ మండలిలో న్యాయవాది పదవికి అరాఫీ ఎన్నికయ్యారు. బిబిసి కథనం ప్రకారం, దేశ అత్యున్నత నాయకుడు మరణిస్తే, రాజీనామా చేస్తే లేదా పదవి నుండి తొలగిస్తే, తాత్కాలిక నాయకత్వ మండలి ఏర్పడుతుంది. ఇది ఇరాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 111లో వివరించడం జరిగింది. ఇదిలావుంటే, అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ అగ్ర నాయకత్వం తుడిచిపెట్టుకుపోయింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికన్ న్యూస్ ఛానల్ ాాదీజకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరాన్‌లో అధికారంలో ఉన్న చాలా మంది నాయకులు చనిపోయారని పేర్కొన్నారు. రెండవ, మూడవ స్థాయి నాయకత్వం కూడా మరణించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. మంగళవారం (మార్చి 3)న, ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సయ్యద్ మజీద్ అల్-రెజా కూడా ఈ దాడిలో మరణించారు. గతంలో, ఖమేనీ కుటుంబంలోని నలుగురు సభ్యులు మరణించారని, వారిలో ఖమేనీ కుమార్తె, మనవడు కూడా ఉన్నారని వార్తలు వచ్చాయి.

## నేపాల్ ఎన్నికల ఎఫెక్ట్.. భారత్ సరిహద్దు 72 గంటల పాటు మూసివేత



**నేపాల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత్ సరిహద్దు మూసివేత**

**నిన్న అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధనలు**

**భద్రతా కారణాల దృష్ట్యా రాకపోకలను నిలిపివేస్తున్నట్టు ప్రకటన**

**నిత్యావసర సేవలు, విదేశీయులకు మినహాయింపు**

నేపాల్‌లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా భారత్-నేపాల్ సరిహద్దును 72 గంటల పాటు మూసివేశారు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయని, గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ శక్తులు దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ లేదా నేపాల్‌లో ఎన్నికలు జరిగినప్పుడు సరిహద్దు పాయింట్లను మూసివేయడం ఇరు దేశాల మధ్య ఒక సంప్రదాయంగా వస్తోంది. ఈసారి కూడా 'ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ ప్లాన్ 2025'లో భాగంగా సరిహద్దును మూసివేయాలని నిర్ణయించినట్టు నేపాల్ సాయుధ పోలీసు దళం (ఏపీఎఫ్) అధికార ప్రతినిధి, డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట తెలిపారు. నిత్యావసర వస్తువుల రవాణా, సరిహద్దు ప్రాంతాల్లో చిక్కుకున్న విదేశీయులకు మాత్రం మినహాయింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నేపాల్ పార్లమెంటులోని 275 స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం 'జెన్ జడ్' ఉద్యమం కారణంగా కూలిపోయింది. అనంతరం ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో సుశీల కార్కీ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో విదేశీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలపై కూడా నిషేధం విధించారు. అనుమానిత వ్యక్తులు, గ్రూపులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు భారత సశస్త్ర సీమా బల్ (ూాదీ)తో కలిసి సమన్వయం చేసుకుంటున్నామని డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట వివరించారు. 'జెన్ జడ్' ఉద్యమ సమయంలో లూటీకి గురైన ఆయుధాలు ఇంకా లభ్యం కాకపోవడంతో మరింత అప్రమత్తంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |

## డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెట్టే అలవాటు పోవాలా? ఈ 5 సూత్రాలు ఫాలో అవ్వండి!



రోజువారీ జీవితంలో తెలియకుండానే డబ్బు వృథా అవుతుంటుంది. చిన్న ఖర్చులు నెలాఖరుకు పెద్ద మొత్తంగా మారతాయి. ఆర్థిక నిపుణుల ప్రకారం, సరైన ప్రణాళికతో ఖర్చులను నియంత్రిస్తే ఆదాయం పెరగకపోయినా పొదుపు గణనీయంగా పెరుగుతుంది. చిన్న లక్ష్యాలతో ప్రారంభించడం వంటి ఐదు ప్రధాన సూత్రాలను పాటించి మీ ఆర్థిక భవిష్యత్తును మెరుగుపరుచుకోండి.

రోజువారీ జీవితంలో తెలియకుండానే డబ్బు వృథా అవుతుంటుంది. చిన్న చిన్న ఖర్చులే నెలాఖరుకు పెద్ద మొత్తంగా మారుతున్నాయి. ఆర్థిక నిపుణుల ప్రకారం సరైన ప్రణాళికతో ఖర్చులను నియంత్రిస్తే ఆదాయం పెరగకపోయినా పొదుపు గణనీయంగా పెంచుకోవచ్చు. ఇందుకు పాటించాల్సిన ఐదు ప్రధాన సూత్రాలను వారు సూచిస్తున్నారు.రోజువారీ జీవితంలో తెలియకుండానే డబ్బు వృథా అవుతుంటుంది. చిన్న చిన్న ఖర్చులే నెలాఖరుకు పెద్ద మొత్తంగా మారుతున్నాయి. ఆర్థిక నిపుణుల ప్రకారం సరైన ప్రణాళికతో ఖర్చులను నియంత్రిస్తే ఆదాయం పెరగకపోయినా పొదుపు గణనీయంగా పెంచుకోవచ్చు. ఇందుకు పాటించాల్సిన ఐదు ప్రధాన సూత్రాలను వారు సూచిస్తున్నారు.

ఖర్చుల ట్రాకింగ్ తప్పనిసరి.. మొదటిగా ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చవుతుందో నమోదు చేయాలి. మొబైల్ యాప్ లేదా చిన్న నోట్‌బుక్‌లో రోజువారీ ఖర్చులను రాస్తే అవసరం లేని ఖర్చులు సులభంగా కనిపిస్తాయి. ఇదే పొదుపు ప్రారంభ దశ అని నిపుణులు చెబుతున్నారు.ఖర్చుల ట్రాకింగ్ తప్పనిసరి.. మొదటిగా ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చవుతుందో నమోదు చేయాలి. మొబైల్ యాప్ లేదా చిన్న నోట్‌బుక్‌లో రోజువారీ ఖర్చులను రాస్తే అవసరం లేని ఖర్చులు సులభంగా కనిపిస్తాయి. ఇదే పొదుపు ప్రారంభ దశ అని నిపుణులు చెబుతున్నారు.

50-30-20 నియమం అమలు.. ఆదాయాన్ని మూడు భాగాలుగా విభజించడం మంచి పద్ధతి. 50 శాతం అవసరాలకు, 30 శాతం వ్యక్తిగత ఖర్చులకు, 20 శాతం పొదుపుకు కేటాయిస్తే ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతుంది. ఈ నియమం ఎక్కువ మంది కోసం పనిచేసే సులభమైన ఫార్ములాగా భావిస్తున్నారు.

50-30-20 నియమం అమలు.. ఆదాయాన్ని మూడు భాగాలుగా విభజించడం మంచి పద్ధతి. 50 శాతం అవసరాలకు, 30 శాతం వ్యక్తిగత ఖర్చులకు, 20 శాతం పొదుపుకు కేటాయిస్తే ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతుంది. ఈ నియమం ఎక్కువ మంది కోసం పనిచేసే సులభమైన ఫార్ములాగా భావిస్తున్నారు.

# వ్యాపారం

## ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే లాభామా? నష్టమా? నిపుణుల సూచన ఇదే!



ప్రస్తుతం చాలామంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉన్నారు. ఇవి డబ్బు నిర్వహణను సులభతరం చేస్తాయి, బ్యాకప్‌గా ఉంటాయి, ప్రత్యేక ఆఫర్లను అందిస్తాయి. అయితే, ప్రతి ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్, వార్షిక ఛార్జీలు, పన్ను చిక్కుల వంటి నష్టాలు కూడా ఉన్నాయి.ప్రస్తుతం చాలా మంది ఒకే బ్యాంక్ ఖాతాతో కాకుండా రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను నిర్వహిస్తున్నారు. సాలరీ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్, బిజినెస్ అకౌంట్, కరెంట్ అకౌంట్ ఇలా అవసరాల ప్రకారం ఖాతాలు పెరుగుతున్నాయి.


అయితే ఎక్కువ అకౌంట్లు కలిగి ఉండటం లాభదాయకమా లేదా భారమా అన్నది పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.


లాభాల విషయానికి వస్తే ఖర్చుల నియంత్రణ సులభమవుతుంది. ఉదాహరణకు జీతం కోసం ఒక ఖాతా, సేవింగ్స్ కోసం మరో ఖాతా ఉంచితే డబ్బు నిర్వహణ క్రమబద్ధంగా ఉంటుంది. ఒక బ్యాంక్‌లో సర్వర్ సమస్యలు వచ్చినా, మరో ఖాతా ద్వారా లావాదేవీలు కొనసాగించవచ్చు. అలాగే కొన్ని బ్యాంకులు అధిక వడ్డీ లేదా ప్రత్యేక ఆఫర్లు ఇస్తాయి కాబట్టి వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. భద్రత పరంగా కూడా మొత్తం డబ్బు ఒకే చోట కాకుండా విభజించి ఉంచడం కొంతవరకు రిస్క్ తగ్గిస్తుంది.

లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ప్రతి ఖాతాలో కనీస నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) నిర్వహించాల్సి రావడం ప్రధాన భారంగా మారుతుంది. అది పాటించకపోతే జరిమానాలు విధించే అవకాశం ఉంది. అలాగే ఎక్కువ డెబిట్ కార్డులు, పాస్‌బుక్లు, యూపీఐ లింకులు ఉండటం వల్ల మేనేజ్ చేయడం కాస్త క్లిష్టమవుతుంది. కొన్ని సందర్భాల్లో వార్షిక చార్జీలు, ఎామీ చార్జీలు వంటి అదనపు ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను దాఖలు సమయంలో అన్ని ఖాతాల వివరాలు ఇవ్వాల్సి రావడం వల్ల గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా అవసరం ఉన్నప్పుడే ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంచడం మంచిదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# క్రీడలు

## జరిమానాలు వేసి డబ్బులు వసూలు చేస్తే సరిపోదు.. సిస్టమ్ మార్చండి.. బోర్డుపై అఫ్రిది






టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు ప్రస్థానం అత్యంత దారుణంగా ముగిసింది. కనీసం సెమీఫైనల్ చేరుతుందనుకున్న ఆ జట్టు సూపర్ 8 దశలోనే ఇంటిముఖం పట్టడంతో ఆ దేశంలో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వైఫల్యానికి బాధ్యులను చేస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆటగాళ్లపై కఠిన చర్యలకు దిగినట్లు సమాచారం. టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు ప్రస్థానం అత్యంత దారుణంగా ముగిసింది. కనీసం సెమీఫైనల్ చేరుతుందనుకున్న ఆ జట్టు సూపర్ 8 దశలోనే ఇంటిముఖం పట్టడంతో ఆ దేశంలో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వైఫల్యానికి బాధ్యులను చేస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆటగాళ్లపై కఠిన చర్యలకు దిగినట్లు సమాచారం.

జట్టులోని ప్రతి ఆటగాడికి రూ.50 లక్షల జరిమానా విధించాలని పీసీబీ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. బోర్డు నుంచి ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ వార్త పాక్ క్రికెట్ వర్గాల్లో పెను దుమారాన్ని రేపుతోంది.ఈ కఠిన నిర్ణయానికి ప్రధాన కారణం భారత్ చేతిలో ఎదురైన ఘోర పరాజయమేనని తెలుస్తోంది. గ్రూప్ దశలో అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా వంటి చిన్న జట్లపై గెలిచినప్పటికీ, టీమిండియా చేతిలో ఓడిపోవడం పాక్ బోర్డుకు మింగుడుపడలేదు. ఇక సూపర్ 8లో న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడం, ఇంగ్లాండ్‌తో ఓటమి, శ్రీలంకపై నామమాత్రపు విజయం సాధించడంతో పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సల్మాన్ అలీ ఆగా సారథ్యంలో బరిలోకి దిగిన పాక్ జట్టు ఏ దశలోనూ పటిష్టమైన జట్టుగా కనిపించకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది.పీసీబీ తీసుకున్న జరిమానా నిర్ణయంపై పాక్ మాజీ దిగ్గజం షాహిద్ అఫ్రిది నిప్పులు చెరిగారు. జరిమానాలు వేయడం వల్ల ఆట మెరుగుపడదని, ఇది చాలా సంకుచితమైన ఆలోచన అని ఆయన మండిపడ్డారు. కేవలం డబ్బులు వసూలు చేస్తే సరిపోదని, అసలు సమస్య క్రికెట్ వ్యవస్థలో ఉందని అఫ్రిది విమర్శించారు. వరుసగా విఫలమవుతున్న ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించి, వారిని మళ్ళీ డొమెస్టిక్ క్రికెట్ ఆడి ఫామ్ నిరూపించుకోమని చెప్పాలని ఆయన సూచించారు. జట్టులో కొత్త రక్తాన్ని నింపాల్సిన సమయం వచ్చిందని, జరిమానాలు వేయడం వల్ల ఆటగాళ్లలో భయం పెరుగుతుందే తప్ప టాలెంట్ బయటకు రాదని అఫ్రిది ఘాటుగా స్పందించారు.


## ఇక వార్ వన్‌సైడేరోయ్.! సెమీస్‌కు ముందే టీమిండియాకు 5 గుడ్‌న్యూస్‌లు..




టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌కు టీమిండియా చేరుకుంది. ఇంగ్లాండ్‌తో వాంఖడేలో తలపడనుంది. ఈ పోరుకు ముందు భారత జట్టుకు ఐదు సానుకూల అంశాలు ఉన్నాయి. స్వదేశంలో టైటిల్ గెలిచే అవకాశం.. సంజూ శాంసన్ ఫామ్.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి చూసేయండి.

టీ20 ప్రపంచకప్ 2026 ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. వెస్టిండీస్‌పై అద్భుత విజయం సాధించి టీమిండియా సెమీఫైనల్‌లోకి అడుగు పెట్టింది. మార్చి 5వ తేదీన ముంబైలోని చారిత్రాత్మక వాంఖడే స్టేడియంలో భారత్ తన సెమీఫైనల్ పోరును ఇంగ్లాండ్‌తో తలపడనుంది. వరుసగా మూడోసారి ఈ రెండు జట్లు సెమీఫైనల్‌లో తలపడడం విశేషం. 2022లో ఇంగ్లాండ్ భారత్‌ను ఓడించి కప్ గెలుచుకోగా, 2024లో భారత్ ఇంగ్లాండ్‌ను ఓడించి కప్ కైవసం చేసుకుంది. ఇప్పుడు 2026లో కూడా ఈ రెండు జట్లు తలపడుతుండడం ప్రపంచకప్ చరిత్రలో ఒకే ప్రత్యర్థితో వరుసగా మూడు సెమీఫైనల్స్ ఆడడం అరుదైన అంశంగా నిలిచింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఐదు గుడ్ న్యూస్‌లు ఉన్నాయి.మొదటిది, స్వదేశంలో టీ20 ప్రపంచకప్ గెలవని రికార్డును బద్దలు కొట్టడానికి, అలాగే వరుసగా రెండు టైటిల్స్ సాధించడానికి టీమిండియా రెండు అడుగుల దూరంలో ఉంది. ఫైనల్‌కు చేరి గెలిస్తే, ఈ అరుదైన ఘనతను సాధించిన జట్టుగా టీమిండియా నిలుస్తుంది. రెండోది, కొంతకాలంగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడిన సంజూ శాంసన్, వెస్టిండీస్‌పై 97 పరుగులు చేసి కీలక సమయంలో ఫామ్ అందుకున్నాడు. ఇది జట్టుకు గొప్ప శుభ పరిణామం. మూడోది, బ్యాటింగ్ ఆర్డర్‌లో తిలక్ వర్మ ఐదో స్థానంలో వచ్చి అద్భుతంగా రాణిస్తున్నాడు. గతంలో మూడో స్థానంలో ఆడిన తిలక్, ఐదవ స్థానంలో రావడంతో జట్టుకు బాగా కలిసి వచ్చింది. జింబాబ్వేతో మ్యాచ్‌లో పవర్ హిట్టింగ్‌తో 44 పరుగులు చేయగా, వెస్టిండీస్‌పై కీలక మ్యాచ్‌లో స్కోర్‌బోర్డు నెమ్మదిగా ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చి ఒక్కసారిగా పరుగులు వేగం పెంచాడు. మధ్య ఓవర్లలో టీమిండియాకు ఇది అద్భుతంగా సెట్ అయింది. నాలుగోది, వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌పై గతంలో టీమిండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐదోది, ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు లేకపోవడం, ఒకవేళ వర్షం వచ్చినా రిజర్వ్ డే ఉండటం టీమిండియాకు కలిసి వచ్చే అంశాలు. ఈ సానుకూల అంశాలు ఇంగ్లాండ్‌పై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోవడానికి భారత జట్టుకు తోడ్పడనున్నాయి.

# 'టాక్సిక్' బజ్ ఓకే..కానీ ఆ ధైర్యమేంటో!



'టాక్సిక్' బజ్ ఓకే..కానీ ఆ ధైర్యమేంటో! పాన్ ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించిన -కేజీఎఫ్-కి ముందు యష్ అంటే కన్నడలో తప్ప ఇతర దక్షిణాది భాషల్లో ఎవరో ఎవరికీ తెలియదు. పాన్ ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించిన -కేజీఎఫ్-కి ముందు యష్ అంటే కన్నడలో తప్ప ఇతర దక్షిణాది భాషల్లో ఎవరో ఎవరికీ తెలియదు. అలాంటి యష్‌ని దేశ వ్యాప్తంగా పాపులర్ అయ్యేలా చేయాడమే కాకుండా కన్నడ ఇండస్ట్రీకి దేశ వ్యాప్తంగా తిరుగులేని క్రేజ్‌ని తెచ్చి పెట్టింది. దీంతో కన్నడ సినిమాకు పాన్ ఇండియా వైడ్‌గా మంచి బజ్ క్రియేట్ అయింది. అలా కేజీఎఫ్ పుణ్యమా అని కన్నడ స్టార్స్ పాన్ ఇండియా సినిమాలకు శ్రీకారం చుట్టడం మొదలు పెట్టారు. అయితే ఈ విషయంలో రిషభ్ శెట్టి సక్సెస్ అయ్యాడే కానీ మిగతా వారు సక్సెస్ కాలేకపోయారు. - కథ నచ్చితే చిన్న పాత్రలైనా చేస్తా దీంతో యష్ అంటే కర్ణాటకలోనే కాకుండా దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ మంచి క్రేజ్ ఏర్పడింది. -కేసీఎఫ్ 2- బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న తరువాత యష్ నుంచి -కేజీఎఫ్ 3- వస్తుందని అంతా ఊహించారు. అయితే దానికి భిన్నంగా లేడీ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్‌తో యష్ -టాక్సిక్- మూవీని చేయడం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ సినిమాల స్థాయిలో రూపొందిన ఈ సినిమా ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ విమర్శల్ని ఎదుర్కోవడంతో టాక్సిక్ దేశ వ్యాప్తంగా వైరల్ అయింది. - సన్నీ డియోల్ జోరు మామూలుగా లేదుగా నెగెటివ్ ప్రచారం జరిగినా భారీ స్థాయిలో ఈ మూవీకి ఫ్రీ ప్రమోషన్ లభించింది. అఫీషియల్ టీజర్‌ని జనవరి 20న విడుదల చేశారు. దీంతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. సినిమా బిజినెస్ రికార్డు స్థాయిలో జరిగింది. బజ్ కూడా భారీగానే ఉంది. మార్చి 19న దక్షిణాది భాషలతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఏరియాల వైజ్‌గా బిజినెస్ కూడా పూర్తయింది. గ్లింప్స్, టీజర్‌లతో దేశ వ్యాప్తంగా ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# ట్రోలింగ్ రేంజ్ ఎంతైనా.. అమ్మడి ముందు జుజుబీ!

బోల్డ్ అండ్ హాట్ బ్యూటీ నిక్కీ తంబోలి గురించి పరిచయం అవసరం లేదు. 'చీకటి గదిలో చితక్కొట్టుడు' సినిమాతో తెలుగు యువతకు మైండ్ బ్లాక్ చేసింది. అలాగే రాఘవ లారెన్స్ 'కాంచన 3'లోనూ నటించిన సంగతి తెలిసిందే. 'ఫియర్ ఫ్యాక్టర్: కాత్రోన్ కే ఖిలాడి' టీవీ షోలో కూడా నటించింది. హిందీలో బిగ్ బాస్ 15 పార్టిసిపేషన్ తో మరింత ప్రజాదరణ పొందింది. ఈ బ్యూటీ వేడెక్కించే ప్రతిభ గురించి ప్రత్యేకించి చెప్పనవరం లేదు. యువత అటెన్షన్ కోసం ఫోటోషూట్లలోనూ అద్భుతంగా ఎలా కనిపించాలో తెలుసు. బిగ్ బాస్ 7 డేట్ లాక్.. అనౌన్స్ మెంట్ లేటెందుకు..? తాజాగా ఈ బ్యూటీ ఓ వీడియో షేర్ చేసి ట్రోలర్స్ ఆహారంగా మారిపోయింది. ఇది చూసిన నెటి జన్స్ అన్ని రకాల కామెంట్లో నిక్కీని ఓ ఆట ఆడుకున్నారు. కొందరైతే ఏకంగా పోర్న్ స్టార్ తోనే పోల్చారు. తాజాగా ఆ సన్నివేశాన్ని ఉద్దేశించి అమ్మడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ' ట్రోలింగ్ నాకేం కొత్త కాదు. మీరు ఎలా పిలిచినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. సోషల్ మీడియాలో ట్రోలింగ్ మాత్రమే పనిగా పెట్టుకున్న కొందరి కోసం ఇక్కడికి రాలేదు. ఎంత స్పందిస్తే అంతకంటే ఎక్కువ వ్యక్తిగత విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రష్మిక కెరీర్ కి గోల్డెన్ ఛాన్స్ ఇది! అందుకే అలాంటి వాటిని అస్సలు పట్టించుకోను. నాపై ట్రోల్ చేసి ఏదో ఒక రోజు వాళ్లకే విసుగొచ్చి వదిలేస్తారు. వాళ్ల కామెంట్లకు రెస్పాండ్ అవ్వాల్సిన పనిలేదు' అంది. నిజమే ఇలాంటి ట్రోలింగ్ లు నిక్కీ తంబోలికి కొత్తేం కాదు. బిగ్ బాస్ లో పాల్గొన్నప్పుడు ఇంతకు మించిన ట్రోలింగ్ ఎక్స్ పీరియన్స్ చూసింది. అనకొండ ముందు వానపాము ఎంత అన్నట్లు? ఇలాంటి ట్రోలింగ్ లు ఎన్నో చూసి ఈ స్థాయికి వచ్చింది. నిక్కీ తంబోలికి హిందీ సహా సౌత్ లోనూ ఫ్యాన్సున్నారు. పలువురు నిర్మాతలు తనకు హాట్ కంటెంట్ ఉన్న స్క్రిప్టుల్ని వినిపించారని తెలుస్తోంది. అయితే వాటికి సంబంధించిన వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. తెలుగు అవకాశాలో కోసం ఎదురు చూస్తోంది. ఎలాంటి అవకాశం వచ్చినా! సిద్ధమేనంటూ గ్రీన్ సిగ్నెల్ ఇచ్చేసింది. ఛాన్స్ ఇచ్చి చూడండి.. నా సత్తా ఏంటో చూపిస్తానంటూ చెప్పకనే చెబుతుంది.



## ట్రోలింగ్‌కు బ్రేక్ సోషల్ మీడియాకు దూరంగా ఆలియా భట్!



ఇప్పటికే పలువురు స్టార్‌లు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, తాజాగా ఆలియా కూడా సోషల్ మీడియా బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ మరోసారి వార్తల్లో నిలిచారు. సెలబ్రిటీలు తరచుగా సోషల్ మీడియా విమర్శలు, ట్రోలింగ్, వ్యక్తిగత ఒత్తిళ్ల మధ్య దాన్నుంచి కొంత విరామం తీసుకోవడం సాధారణమే. ఇప్పటికే పలువురు స్టార్‌లు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, తాజాగా ఆలియా కూడా సోషల్ మీడియా బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఆలియా స్టేజ్ షో పై సోషల్ మీడియాలో విమర్శలు ఇటీవలి కాలంలో ఆమె ఇంటర్నేషనల్ స్టేజ్‌లపై చేసిన ప్రదర్శనలు, ఫ్యాషన్ అప్పియరెన్సులు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. కొంతమంది నెటిజన్లు ఆమె స్టైల్, ఎంపికలపై విమర్శలు గుప్పించగా, మరికొందరు వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ ట్రోలింగ్ ఆమెను లోపల నుంచి ప్రభావితం చేసినట్టుగా సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. బయటకు ఎంత నిర్లక్ష్యంగా కనిపించినా, నిరంతర విమర్శలు ఎంతటి వారినైనా మానసికంగా కలవరపెడతాయని ఆమెకు దగ్గరైన వ్యక్తులు వెల్లడించారు. - కథ నచ్చితే చిన్న పాత్రలైనా చేస్తా సోషల్ మీడియాకు దూరంగా ఆలియా ఈ నేపథ్యంలో, ఆలియా కొంతకాలం పాటు సోషల్ మీడియా దూరంగా ఉండి, పూర్తిగా తన కెరీర్ పరమైన కమిట్‌మెంట్స్‌పై దృష్టి సారించాలని భావిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా ప్రముఖ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న లవ్ అండ్ వార్ సినిమాపై ఆలియా స్పెషల్ ఫోకస్ చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆలియా తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో కలిసి నటించనున్నారు. సినిమా రిలీజ్ టైమ్ కు మాత్రమే ఆమె ప్రమోషన్ల కోసం మళ్లీ ప్రజల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. - సన్నీ డియోల్ జోరు మామూలుగా లేదుగా ఫ్యామిలీకి టైమ్ కేటాయించాలని నిర్ణయం అప్పటివరకు పబ్లిక్ అపియరెన్సులు, ఈవెంట్లు, అవార్డు ఫంక్షన్లు వంటి కార్యక్రమాలకు విరామం ఇవ్వాలని ఆలియా నిర్ణయించుకున్నట్టు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. వ్యక్తిగతంగా కుటుంబంతో గడిపే సమయాన్ని పెంచుకోవాలనే ఆలోచన కూడా ఈ నిర్ణయానికి కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. తన కూతురితో ఎక్కువ టైమ్ గడపాలని ఆలియా భావిస్తున్నారని సమాచారం.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.